శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఏప్రిల్26, ప్రభాతవార్త: సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 0క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 57.869టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టా 0 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.689మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

కబడ్డీ పోటీలకు ఎంపీ విపిఆర్‌కు ఆహ్వానం

నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం 13వ అంతర్ జిల్లాల మెన్, ఉమెన్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనాల్సిందిగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం క్యాంపు కార్యాలయంలో కలిసి కరపత్రాన్ని ఎంపీకి అందజేశారు. మే 7, 8, 9, 10 తేదీల్లో జరగనున్న పోటీల్లో 26 జిల్లాల నుంచి పురుష, మహిళల జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు ఎంపీకి తెలియజేశారు. సంగం మండలం దువ్వూరులో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ కోశాధికారి కాటంరెడ్డి రవీంద్రరెడ్డి, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సతీష్, సంగం మండలాధ్యక్షులు రవీంద్రరెడ్డి, టీడీపీ నాయకులు దయాకర్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్మారక స్తూపం,జాతీయ జెండా ఆవిష్కరించిన వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం మహానుభావులు దేశం కోసం భావితరాల కోసం వారి జీవితాలను త్యాగం చేశారని తెలిపారు. **అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ,** స్వామి వివేకానంద ప్రజలను చైతన్యపరిచారని అభివర్ణించారు. మహానుభావులు శిక్షలు ఉంటాయని తెలిసి కూడా ముందుకు వచ్చి దేశానికి సేవ చేశారని కొనియాడారు. ఇది త్యాగ ఫలితాలు మనం అనుభవిస్తున్నామని వీరి త్యాగాల రుణం తీసుకోవాలంటే మన జీవితం సరిపోదు అని అన్నారు. వీరి త్యాగాలని స్మరించుకోవాల్సిన క్రమశిక్షణను పాటించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉందని అన్నారు. నేటి సమాజంలో బ్రిటిష్ వారు లేరు అనుకోవద్దని నిరక్షరాక్షత వివక్షత లంచగొండితనం ఉన్నాయని వాటి మీద అందరం కలిసి పోరాడుదాం అని పిలుపునిచ్చారు. నేడు జనగణమన పడుతుంటే ఒక ప్రత్యేక అనుభవం వచ్చిందని వెంట్రుకలు నిక్కబడుచుకున్నాయని అన్నారు.ఈ సెంటర్లో మరోసారి కుల మతాల పేరుతో మతకలహాలు గొడవలు సృష్టించడం మంచిది కాదని అందరం కలిసి సమాజంలో మార్పు తేవాలని శక్తి లేని దేశం ఎక్కడ ఉంది అంటే ఆధార్ సెంటర్లో ఉందన్న పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. **ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ** దేశం కోసం పోరాడిన మహనీయుల స్థూపాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. కులమతాలు వేరైనా మనం భారతీయులమని గుర్తించుకోవాలన్నారు. మనం పీల్చేగాలి తాగే నీరు తిరిగే ఊరు మనవి కావని అవన్నీ నేడు మనకు సొంతమయ్యాయి అంటే ఆనాటి మహానుభావుల కృషి అని తెలిపారు. స్వాతంత్ర సమరయోధులు కోటమరెడ్డి రామిరెడ్డి మనవడిగా నన్ను సన్మానించిన రోజు ఎంతో సంతోషించానని స్వతంత్ర పోరాటంలో నా రక్తం కూడా ఉందని ఆనందపడ్డానని అన్నారు.

ఈ సందర్భంగా మేయర్ సుజాత మాట్లాడుతూ ఇంతటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, స్వాతంత్ర సమరయోధుల్ని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, వివాదాలు లేకుండా అందరి ఆమోదయోగ్యంతో కార్యక్రమాన్ని పూర్తిచేసిన అబ్దుల్లా చేసిన మనస్పూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు మంచి కార్యక్రమంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, చరిత్రకారులు సయ్యద్ నజీర్, కాళిదాసు పురుషోత్తం లు పాల్గొన్నారు.

స్టాక్ మార్కెట్ ఆపరేషన్స్ పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి నారాయణ

నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ ఎంబీఏ విభాగానికి చెందిన డీన్ డాక్టర్ గంగినేని ధనంజయ్ రచించిన స్టాక్ మార్కెట్ ఆపరేషన్స్ అనే పుస్తకాన్ని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తన సతీమణి రమాదేవితో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పుస్తకం విద్యార్థులు, పెట్టుబడి దారులు, ఫైనాన్స్ పై ఆసక్తి కలిగిన వారికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఫైనాన్షియల్ లిటరసీ, స్టాక్ మార్కెట్‌పై అవగాహన అత్యంత అవసరమని తెలిపారు. పుస్తక రచయిత డాక్టర్ గంగినేని ధనుంజయ్ బోధన, అకడమిక్ రంగాల్లో మూడు దశాబ్దాల విశేష అనుభవం ఉన్న ప్రముఖ విద్యావేత్తని కొనియాడారు. ఆయన రచించిన ఈ పుస్తకం భారతీయ ఈక్విటీ మార్కెట్ నిర్మాణాన్ని సులభంగా అర్థమయ్యే విధంగా సమగ్రంగా వివరిస్తుందని తెలిపారు. విద్యార్థులకు బలమైన పునాది అందించడమే కాకుండా, పెట్టుబడి దారులకు సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఫైనాన్స్ అభ్యాసకులకు ప్రాయోగిక జ్ఞానాన్ని అందించడంలో ఈ పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నారాయణ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యా ప్రమాణాలను పెంపొందిస్తూ, అధ్యాపకులను పరిశోధనలు, రచనల వైపు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎంబీఏ విద్యార్థులు, సిబ్బంది పాల్గొని డాక్టర్ ధనుంజయ్‌ని అభినందించారు.

కావలిని స్వచ్ఛతలో అగ్రగామిగా తీర్చిదిద్దుదాం

కావలి ఎమ్మెల్యే దుగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పిలుపు

కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : కావలి పట్టణాన్ని పరిశుభ్రతలో రాష్ట్రంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆదివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. మన కావలి మన పరిశుభ్రత అనే నినాదంతో ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటిని ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా పట్టణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. అనంతరం ప్రత్యేకంగా రూపొందించిన క్యూఆర్‌కోడ్‌ను విడుదల చేసి ప్రజలు తమ ప్రాంతాల్లో ఉన్న పారిశుద్ధ్య సమస్యలను నేరుగా తెలియచేయవచ్చునని తెలిపారు. క్యూఆర్ కోడ్‌లో ఉన్న 13 ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం ద్వారా డ్రైనేజ్ సస్యలు చెత్తనిర్వహణ లోపాలు, దోమలు పెరుగుదల, వీధులు చిమ్మే ప్రదేశాలు తదితర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావచ్చని వివరించారు. ప్రజలు అందించే సమాచారం. అధారంగా మున్సిపల్ సిబ్బంది వేగంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తారని ప్రభుత్వం కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఎవరో వచ్చి చేస్తారు అనే భావనను విడిచి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అందరూ కలసి పనిచేస్తే కావలికి రాష్ట్ర స్థాయి అవార్డు సాధించడం సాధ్యమవుతుందనానన్రు. రాబోయే రోజుల్లో మున్సిపల్ సిబ్బంది ద్వారా క్యూఆర్ కోడ్ వివరాలు ప్రజలకు చేరవేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కొద్ది సమయం కేటాయించి తమ అభిప్రాయాలను నమోదు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జనగణనలో ప్రతి కుటుంబం బాధ్యతగా తమ వివరాలను నమోదు చేయాలి- జాయింట్ కలెక్టర్ మొగలి వేంకటేశ్వర్లు

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తు న్న జనగణన కార్యక్రమంలో ప్రతి కుటుంబం బాధ్యతగా తమ వివరాలను నమోదు చేసుకో వాలని జాయింట్ కలెక్టర్ మొ గిలి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం నగరంలోని వి.ఆర్.సి నుండి ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వరకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె అవగాహన రన్‌లో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ నందన్, డీఆర్వో విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీ వరకు ప్రజలు స్వయంగా ఆన్‌లైన్ ద్వారా తమ ఇళ్ల వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మే 1 నుండి 30వ తేదీ వరకు ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి భౌతిక గణన చేపడతారని చెప్పారు. దేశ ప్రగతికి జనగణన కీలకమని, ఇది ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ నందన్ మాట్లాడుతూ 2011 తర్వాత మళ్లీ దేశ వ్యాప్తంగా జనగణన చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ తమ వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఖచ్చితమైన జనాభా గణాంకాలు అభివృద్ధి ప్రణాళికలు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల స్థాపనకు దోహదపడతాయని వివరించారు. ప్రజలందరూ విస్తృతంగా పాల్గొని దేశాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. వి.ఆర్.సి నుంచి రామలింగాపురం, మినీ బైపాస్, మాగుంట లేఔట్, కెవిఆర్ సర్కిల్, కొండాయపాలెం గేట్ మీదుగా ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీ వీపీఆర్‌కు సాగర్ మిత్రల ధన్యవాదాలు

- సాగర్ మిత్ర సమస్యలపై కేంద్రం స్పందన
- మరో ఆరు నెలలు పీఎంఎంఎస్‌వై సేవలను కొనసాగిస్తూ నిర్ణయం
- ఇందుకు సంపూర్ణ సహకారం అందించిన ఎంపీకి ధన్యవాదాలు
- కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం సాగర్ మిత్ర సమస్యలను కేంద్ర మంత్రి సాయిలో వివరించి మరో ఆరు నెలలు ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన సేవలను పొడిగించడంపై సాగర్ మిత్రలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం తన కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. శాలువాతో ఘనంగా సత్క రించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి తాము రుణపడి ఉంటామని ఏపీ సాగర మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు సభ్యులు స్పష్టం చేశారు. తక్కువ జీతానికి పని చేసే తమ సమస్యను ప్రస్తావించి సేవలను పొడిగింపు చేసేలా కృషి చేయడం సంతోషమన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఫిబ్రవరి 11న కేంద్ర మత్స్యశాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగాని ఢిల్లీలో కలిసి పీఎంఎంఎస్‌వై ఫేజ్-1 కింద నియమించబడిన సాగర్ మిత్ర సేవలు 31-03-2026 న ముగియనున్నాయని, వారి సేవలను పొడిగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాగర్ మిత్రల స్థానిక మత్స్యకారులకు వివిధ ప్రభుత్వ పథకాలు , కార్యక్రమాల గురించి అవగాహన కల్పించడం, తీర ప్రాంత మత్స్యకార వర్గాల మధ్య కీలకమైన అనుసంధానంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రధాన్ మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని 2026 సెప్టెంబర్ వరకు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంతో ఈ పథకం కింద ఉన్నసాగర్ మిత్రలు హర్షం వ్యక్తం చేశారు. సేల కొనసాగింపు చేయడం తమకు ఆనందంగా ఉందన్నారు. ఎంపీని కలిసిన వారిలో ఆవుల వాసు, ఏపీ సాగర మిత్ర ఎంప్లాయిస్ యూనియన్ నెల్లూరు అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, సభ్యులు స్వప్న, లక్ష్మీ, మొబీన, మోహన్ తదితరులు ఉన్నారు.

జిల్లాలో ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత లేదు

- అపోహలు నమ్మొద్దు - జేసీ వెంకటేశ్వర్లు

నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 26,ప్రభాతవార్త: జిల్లాలో ఎక్కడా కూడా పెట్రోల్, డీజిల్ కొరత లేదని, అసత్య ప్రచారాలను నమ్మి వాహనదారులు ఆందోళన చెందవద్దని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. ఆదివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో, జిల్లాలో ఇంధన కొరత ఉందంటూ వస్తున్న అపోహలపై డీఎస్ఓ లీలారాణితో కలిసి జాయింట్ కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 243 పెట్రోల్ పంపుల్లో సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎక్కడా కొరత లేకుండా నిరంతర సరఫరా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆయిల్ కంపెనీల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో ఇంధన సరఫరా సక్రమంగా కొనసాగుతున్నప్పటికీ, కొరత ఉందనే అపోహల కారణంగా కొన్ని పెట్రోల్ బంకుల్లో రద్దీ కనిపిస్తున్నదని పేర్కొన్నారు. వినియోగదారులు అవసరమైన మేరకు మాత్రమే పెట్రోల్, డీజిల్ తీసుకోవాలని సూచించారు. క్యాన్‌లు, బాటిల్స్‌లో పెట్రోల్, డీజిల్ నింపడం నిషేధించబడినదని, అటువంటి చర్యలు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు సహకరించాలని కోరారు. వ్యవసాయం, ఆక్వా రంగాలకు అవసరమైన డీజిల్ సరఫరా నిరంతరంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి రీఫిల్లింగ్ స్టేషన్‌ను పర్యవేక్షించేందుకు తహసీల్దార్లు, పౌర సరఫరాల ఉప తహసీల్దార్లను నియమించి నిల్వల పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ కంపెనీలు అప్పు ప్రాతి పదికన సరఫరా చేయని కారణంగా జిల్లాలోని 15 పెట్రోల్ బంకుల్లో మాత్రమే తాత్కాలికంగా ఇంధనం అందుబాటులో లేదని, మిగిలిన అన్ని బంకుల్లో సరిపడా నిల్వలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఏ పెట్రోల్ బంక్ యాజమాన్యం నోస్టాక్ బోర్డులు పెట్టినా లేదా కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయ త్నించినా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని జేసీ హెచ్చరించారు. వినియోగదారులు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా 9492273897 ఫోన్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్ఓ లీలారాణి, ఏఎస్ఓ లక్ష్మినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

బంగారు చీరతో వాసవీ కన్యకా పరమేశ్వరి

కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త : కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆదివారం జయంతి సందర్భంగా బంగారు చీరతో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్య క్రమాలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు లలితా సహస్రనామ పారాయణ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు. అనంతరం ఈ కా ర్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈకార్యక్రమంలో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్.రమేష్‌బాబు,కోశాధికారి ఎం.రమేష్ బాబు,ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య,ఉభ య కర్తలు కారంశెట్టి వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం సతీ మణి సులోచనమ్మ కుమారులు రవి, కిరణ్‌కుమార్, అశోక్ దంపతులు పాల్గొన్నారు.

ఇది ముళ్ల పొద కాదు.. అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ హెల్త్ క్లినిక్



కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త : గత ప్రభుత్వం మండలంలోని 16 సచివాలయల పరిధిలో హెల్త్ క్లినిక్‌లు నిర్మించాలని చర్యలు చేపట్టి వీటికి శంకుస్థాపన కార్యక్రమం కూడా గతంలో చేపట్టడంజరిగింది. అయితే మండల పరిధిలోని మోడగుంట, గుమ్మలదిబ్బ గ్రామాల్లో మాత్రం ఈ హెల్త్ క్లినిక్‌లు సిద్ధం కాగా.. మిగిలిన 14 సచివాలయాల్లో .. 6 సచివాయాల్లో అసలు పనులు ప్రా రంభం కాకపోగా మిగిలిన 8 ప్రాంతాల్లో అసంపూర్తి దశలో దర్శనమిస్తున్నాయి. అసలు ఈ ప్రాంతంలో భవనం ఉందనే పరిస్థితి కానరాక మొత్తం ఈ ప్రాంతం అంతా ముళ్ల పొదలుగ దర్శనమిస్తున్నాయి. ప్రభుత్వం ఈ ఏర్పాటు ఉద్దేశం మంచిదైనా ఆశించిన మేర నిధులు విడుదల చేయకపోవడంతో అసంపూర్తి దశలోనే ఈ భవనాలు పునరిల్లుతున్నాయి. ఇప్పటికైనా ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇటువంటి వాటిని గుర్తించి అసలు అవి నిర్మాణానికి ఆమోదకరంగా ఉన్నాయా లేదా పరిశీలించి వాడుకలోకి తేవాలని ఆయా గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

బ్రహ్మోత్సవాలకు సియం చంద్రబాబును ఆహ్వానించిన కురుగొండ్ల

రాపూరు,ఏప్రిల్26ప్రభాతవార్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, ఫెస్టివల్ కమిటీ సభ్యులు చెన్ను తిరిపాల్ రెడ్డి, పీర్ల సోమయ్య యాదవ్, ఆలయ ఉప కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్దన్ రెడ్డి,ఆలయ ప్రధానార్చకులు పెంచల పెంచలయ్య స్వామిలతో కలసి విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో సియం చంద్రబాబు నాయుడును కలసి ఏప్రిల్ 27 నుండి మే 3వ తేది వరకు జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆలయ ప్రధానార్చకులు పెంచల పెంచలయ్య స్వామి, వేదపండితులు వర్ధన్ స్వామి, సాయి స్వామిలతో కలసి వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేసి, స్వామి వారి శేషవస్త్రం, స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా నెల్లూరు అభివృద్ధి ఆగదు - మంత్రి నారాయణ

- 3వ డివిజన్‌లో 19.2 లక్షలతో సీసీ డ్రైన్ పనులకు శంకుస్థాపన
- నాడు మునిగిన నెల్లూరు- నేడు మారుతున్న రూపురేఖలు
- 50 కోట్లతో కాలువల ఆధునీకరణ

నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు నగరంలోని 3వ డివిజన్ అరవింద నగర్‌లో 19.2 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీడ్రైన్ పనులకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. అభివృద్ధి ప్రదాతకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి నారాయణమాట్లాడుతూ 2017 వరదల సమయంలో నెల్లూరు నగరం ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేశారు. అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబునాయుడు నాలుగు రోజులు నెల్లూరులోనే ఉండి పరిస్థితిని చక్క దిద్దారన్నారు. ముంపు పరిస్థితిని స్వయంగా చూసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెల్లూరును కాపాడేందుకు రాష్ట్ర బడ్జెట్ నుంచి కాలువల ఆధునీకరణ కోసం 50 కోట్లు కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం ఆ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులపై కొందరు రాజకీయం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.కాలువలపై ఇళ్ళు నిర్మించుకున్న వారిని ప్రలోభపెట్టి లబ్ధి పొందే కుట్రలు చేశారని ఆరోపించారు. తామెవరికి అన్యాయం చేయలేదని నిర్వాసితుల సహకారంతో పనుల్లో వేగం పెంచామన్నారు. కాలువల విస్తరణలో ఇళ్లు కోల్పోయిన 80 మందికి అద్దె చెల్లిస్తున్నామని, వారందరికి 2.5 లక్షలతో పక్కా ఇళ్ల ప్రభుత్వం నిర్మించి ఇస్తుందని భరోసా ఇచ్చారు. ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించినా నగరాభివృద్ధి ఆగదనిస్పష్టం చేశారు. నగర కమీషనర్ నందన్, మేయర్ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజేతారెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు మామిడాల మధు, శ్రీకాళహస్తి పాలకమండలి సభ్యురాలు కొమ్మరి విజయమ్మ, డివిజన్ కో బీఎల్వీ జాన్సీ, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

అద్భుతం అయోధ్య నమూనా ఆలయం : పొంగూరు రమాదేవి

నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు ఏస్వీజీఎస్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అయోధ్య బాల రాముడి నమూనా ఆలయాన్ని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి ఆదివారం దర్శించారు. టీడీపీ, జనసేన మహిళా నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రమాదేవికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్టాల్స్‌ని సందర్శించి సరదాగా గడిపారు రమాదేవి మాట్లాడుతూ సాక్షాత్తు ఆ అయోధ్య రామ మందిరమ్ మన నెల్లూరు నగరానికి తరలివచ్చినట్లుగా ఉందన్నారు.1.50 కోట్ల భారీ వ్యయంతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మందిర నమూనాను నిర్మించారని, వంద మంది సుశిక్షితులైన శిల్పులు రాత్రింబవళ్లు శ్రమించి, ప్రతి అంగుళాన్ని అచ్చం అయోధ్య ఆలయం లాగే తీర్చిదిద్దారని అభినందించారు. ప్రతి ఒక్కరూ అయోధ్య బాలరాముడిని దర్శించుకునే సువర్ణ అవకాశం ఇది అన్నారు. ఆధ్యాత్మికతతో పాటు 100 రూపాయలకే అమ్యూజ్‌మెంట్ రైడ్స్, షాపింగ్ స్టాల్స్‌తో ఆహ్లాదభరిత వాతావరణం కల్పించారని తెలిపారు. చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా 60 రోజుల పాటు సాగే ఈ బృహత్తర జాతర నగరానికి కొత్త కళను తెచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ వచ్చి ఈ అద్భుతమైన ఆధ్యాత్మిక, వినోద వేడుకను కళ్లారా చూడాలన్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజేతారెడ్డి, మార్కెటింగ్ కమిటీ సభ్యురాలు గుణుకుల విజయలక్ష్మీ, కాపు భవన్ కమిటీ సభ్యురాలు సూరిశెట్టి గాయత్రి, జిల్లా ఆర్యవైశ్య సంగం మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు మెంటా కళ్యాణి, బీజేపీ మహిళా నేత రాజేశ్వరి, ఉస్మాన్ సాహెబ్ పేట రామాలయ పాలక మండలి చైర్మన్ శ్రీనివాసులు, టీడీపీ మహిళా నేతలు పాల్గొన్నారు.

అవాకులు చవాకులు పేలితే ఊరుకోం

- వైసీపీ నేతలపై మంత్రి నారాయణ ఫైర్

- నిజాలు ఉంటే నిర్భయంగా రాయండి - తప్పులు ఉంటే సరిదిద్దుకొంటాము

నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్న వైఎస్సార్‌సీపీ అసత్య ఆరోపణలతో కాలం వెళ్లదీస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మండిపడ్డారు. ప్రతిపక్షం ఎన్ని కుట్రలు పన్నినా అభివృద్ధిని అడ్డుకోలేదని స్పష్టం చేశారు. ఆదివారం నగరంలోని మూడవ డివిజన్‌లో పర్యటించిన మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. అభివృద్ధిపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టారు. ఎండ తీవ్రతను 2 డిగ్రీలు తగ్గించేందుకు ప్రతి 5 మీటర్లకు ఒక చెట్టు నాటాలని సంకల్పించానన్నారు. ఇందుకోసం కార్పొరేషన్ నుంచి ఒక్క పైసా ఖర్చు చేయకుండా దాతలద్వారా నిధులు సేకరించామని స్పష్టం చేశారు. కేవలం చెట్ల కోసమే ఒక దాత 2 కోట్లు ఇచ్చారని, చెట్లు, ట్రీ గార్డులు కూడా తన స్నేహితులే అందజేస్తున్నారని తెలిపారు. దేశ విదేశాల్లో ఉన్న తన మిత్రుల సహాయం అడుగుతున్నది తన ఇంటి కోసం కాదని, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సిటీ అభివృద్ధి కోసమేనని పేర్కొన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ వీఆర్ హైస్కూల్‌ను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దితే దానిపైనా విమర్శలు చేయటం సబబు కాదన్నారు. వీఆర్సీ లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వం అమలు చేస్తుంటే, ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ నారాయణ గ్రూప్స్ ద్వారా ఉచితంగా ఇస్తున్నామని వెల్లడించారు. వీఆర్సీకి నారాయణ విద్యాసంస్థల నుంచే తొలుత పది బస్సులు కేటాయించడం జరిగిందని, వాటి నిర్వహణ ఖర్చు కూడా తన పిల్లలే భరిస్తున్నారన్నారు. సీఎస్సార్ ఫండ్ ద్వారా యూనియన్ బ్యాంకు ఇచ్చిన నాలుగు బస్సుల నిర్వహణకు నెలకు 67 వేల రూపాయలు, మిగిలిన ఆరు బస్సులకు నెలకు లక్షా పదిహేను వేల నిర్వహణ ఖర్చు నారాయణ విద్యాసంస్థే బరిస్తోందని గుర్తు చేశారు. సీఎస్సార్ ఫండ్‌తో పాటు ఆదాయంలో కొంత పేదలకు కేటాయించుమని తానా పిల్లలకు చెప్పానన్నారు. పేదరికం వల్ల తాను నడిచి బడికి వెళ్లేవాడినని తెలిపారు. పేద విద్యార్థుల కష్టాలు తెలిసిన వాడిగా 5 కోట్ల సొంత నిధులతో 7900 సైకిళ్లను పంపిణీకి సిద్ధం చేశామని తెలిపారు. ఇవన్నీ ఇప్పటి వరకు చెప్పుకోలేదన్నారు. నిరుపేద పిల్లల కోసం ప్రభుత్వ స్కూల్స్‌ని బాగు చేస్తుంటే ఓర్వ లేక అడ్డు తగలటం అవాకులు చెవాకులు పేలటం ఆవేదన కలిగిస్తోందన్నారు. నేను తప్పు చేయను, చేయాల్సిన అవసరం నాకు లేదని విమర్శలకు సమాధానం చెప్పాల్సిన అవసరం అంతకన్నా లేదన్నారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు వాస్తవాలు తెలియాలి కాబట్టే చెబుతున్నానన్నారు. ఎవరెన్నీ కుట్రలు చేసినా అభివృద్దే అజెండాగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అంతర్గత ఆదిపత్య పోరు సహజమేనన్నారు.దాన్ని బూతద్దంలో చూడవద్దని హితవుపలికారు. వ్యక్తిగతంగా వ్యక్తులను టార్గెట్ చేస్తూ మీడియా సోషల్ మీడియా కథనాలు ఇవ్వడం బాధాకరమన్నారు. నిజాలు ఉంటే నిర్భయంగా ఇవ్వండి తప్పులు ఉంటే సరిదిద్దుకుంటామని అన్నారు. ప్రజలు ప్రతిపక్షాల మాయలో పడి మోసపోవద్దన్నారు.కాస్త ఓపిక పడితే పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు.

వేడుకగా వేదగిరి అంకురార్పణ కార్యక్రమం

నెల్లూరు అగ్రికల్చర్, ఏప్రిల్ 26,ప్రభాతవార్త నరసింహకొండపై వెంచే సియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్స వాల అంకురార్పణ కార్యక్రమం ఆదివారం స్వామివారి సన్నిధిలో వేడుకగా జరిగింది. ఆలయ చైర్మన్ ఇందు పూరు అచ్యుత్ శంకర్‌రెడ్డి, ఈవో వేమూరి గోపి, ప్రధాన అర్చకులు మాధవగిరి భాస్కరాచార్యులతో పాటు, ఆలయ అర్చక స్వాములు పాల్గొన్నారు. వేద పండితులు శాస్త్రోక్తంగా ఆద్యంతం వేడుకగా ఈ క్రతువును జరిపించారు. అంకురార్పణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దువ్వూరు నరసింహులు వారి బ్రదర్స్ వ్యవహారించారు.

ఘనంగా వాసవీ మాత జయంతి వేడుకలు

కలువాయి ఏప్రిల్ 26 ప్రభాతవార్త : వాసవీమాత జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వాసవీ క్లబ్ ఇంటర్ నేషనల్ వారి ఆదేశాల మేరకు ఆదివారం అమ్మవారి వేడుకలను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ కలువాయి అధ్యక్షురాలు పువ్వాడి రాధమ్మ ఆధ్వర్యంలో అమ్మవారి చిత్రపటానికి విశేషంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పసుపు కుంకుమ అందజేశారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి కొలపర్తి సురేంద్రబాబు, కోశాధికారి కొమ్మురి హజరత్‌బాబు, ఇంటర్ నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పువ్వాడి వెంకట కిష్టయ్య, ఆర్యవైశ్య సంఘం మహిళలు పాల్గొన్నారు.

న్యూరో అప్డేట్-2026 నెల్లూరులో ప్రతిష్ఠాత్మక న్యూరాలజీ సదస్సు

నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం : నారాయణ మెడికల్ కాలేజీ న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్ఎస్ సంపత్ కుమార్ న్యూరాలజిస్ట్ డాక్టర్ ఫణికుమార్ ఆధ్వర్యంలో న్యూరో అప్డేట్ 2026 అనే ప్రతిష్ఠాత్మక న్యూరాలజీ సదస్సు ఏప్రిల్ 26, 2026న నెల్లూరులోని ప్రభుత్వ వైద్యశాల నందు నిర్వహించారు. ఈ సదస్సులో అటాక్సియా, మయస్తీ నియాగ్రేవిస్, ఏఎల్ఎస్, ఎస్ఎంఏ, ఏపీలెప్సీ, తలనొప్పి,వ్యాధులు, డిమెన్షియా, న్యూరో ఇమ్యునాలజీ, న్యూరోమస్క్యులర్ డిసార్డర్స్ వంటి న్యూరాలజీకి సంబంధించిన ముఖ్య అంశాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. దేశంలోని ప్రముఖ న్యూరాలజిస్టులు, ఎపిలెప్టాలజిస్టులు, న్యూరో ఇమ్యునాలజీ నిపుణులు ఫ్యాక్టల్టీగా పాల్గొని తాజాగా వైద్య పద్ధతులు, నిర్ధారణ విధానాలు, చికిత్సా మార్గాలపై ప్రశంగించారు. ఈ సదస్సులో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, న్యూరాలజిస్టులు, ఫిజిషియన్లు, ఇంటర్నిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువ వైద్యులకు పోస్టర్ ప్రజెంటేషన్, ఇంటరాక్టివ్ సెషన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బేసిక్ టూ బెస్ట్ ప్రాక్టిస్ అనే ప్రధాన థీమ్‌తో నిర్వహించిన ఈ సదస్సు ద్వారా ప్రాథమిక జ్ఞానం నుంచి అత్యాధునిక వైద్య పద్ధతుల వరకు సమగ్ర అవగాహన అందించబడింది. న్యూరాలజీ రంగంలో తాజా పరిజ్ఞానం, నిపుణుల మార్గదర్శకత్వం, ఉత్తమ వైద్య పద్ధతుల సమ్మేళనంగా న్యూరోఅప్డేట్ 2026 నిలిచింది.

శ్రీచైతన్య విద్యాసంస్థల వార్షికోత్సవంలో సినీహీరో సుమన్

అల్లూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త: అల్లూరు మండలం నార్త్ మోపూర్‌లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల 23వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా సినీహీరో సుమన్ తల్వార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ విద్యార్థులను చూస్తుంటే చిన్ననాటి బాల్యం గుర్తుకువస్తొందని తెలిపారు. విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థుల ఆశీర్వదించారు. ఈ విద్యాసంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకొన్నాయి. విద్యాసంస్థల కరస్పాండెంట్ శివకుమార్ డైరెకటర్ కాజా రహంతుల్లా మాట్లాడుతూ ప్రతి ఏడాది విద్యార్థుల ఉత్సాహాన్ని ప్రోత్సహిస్తూ వార్షికోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది వార్షికోత్సవానికి హీరో సుమన్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్‌సిడి సిఎల్ అడిషనరల్ డివిజనల్ ఇంజనీర్ చీఫ్ డి.ఖాదర్‌డబాషా, నెలూలరు మెడికల్ కాలేజ్ అసోసియేట్ ప్రొపెసర్ డాక్టర్ షేక్ కాలేషాబాషా, అల్లూరు మండల ఎంఈఓలు ఎన్.రవీంద్రనాథ్ సునీత, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక లక్ష కుంకుమార్చన

కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త : కోవూరులోని రైల్వే ఫీడర్స్ రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రాత:కాలమునే అర్చకులు అవధానం నందకిషోర్ శర్మ ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. అనంతరం ఉభయకర్తల సహకారంతో సాంప్రదాయబద్దంగా సామూహిక లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారి లక్ష కుంకుమార్చన గురించి రుత్వికులు మహిళా భక్తులకు వివరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్. రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్ బాబు, ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, ఉభయకర్తలు కారంశెట్టి వెంకటసుబ్బయ్య జ్ఞాపకార్థం సతీమణి సులోచనమ్మ కుమారులు రవి, కిరణ్‌కుమార్, అశోక్ దంపతులు పాల్గొన్నారు.

గండిరెడ్డిపల్లిలో భూములపై నిఘా ఉంచండి

ఉదయగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచాయతీలో గల గంగిరెడ్డిపల్లి గ్రామ సర్వే నెంబర్ 1297/2 లో వెంకట్రావుపల్లి చెరువుకు వెళ్లే రోడ్డు పక్కనే ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు సిద్ధం చేస్తున్నారు. గతంలో అధికారులు చెప్పినా ఈ వ్యక్తి పెడచెవున పెట్టిన వ్యక్తి ఈయన పేరు తురక రమణయ్య గతంలో పలుమార్లు హెచ్చరిక బోర్డులు పెట్టినా చూసి చూడనట్లు పొమ్మని రాజకీయ నాయకుల చేత పలుకుబడి ఉపయోగిస్తూ అప్పుడు కొంచెం అప్పుడు కొంచెం బాగు చేసుకుంటూ ఉన్న వ్యకితన ఇతను వెంకట్రావుపల్లి చెరువు నుండి దైర్యంగా మట్టితోలి చదును చేస్తూ ఉన్నారు. ఇవే కాదు మరికొన్ని సర్వే నెంబర్లు స్పెషల్ అధికారులు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. 533 సర్వే నెంబర్ దగ్గర నుండి అన్ని బోగస్ వ్యవహారం నడుస్తుంది. రెవెన్యూశాఖ న్యాయశాఖ చొరువ చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ఆ ప్రాంతంలో నిజాలు వెలుగు తీస్తారని స్పెషల్ ఆఫీసర్ ని ప్రజలు కోరుతున్నారు.

ఎస్‌వీ వ్యవసాయ కళాశాల విద్యార్థుల సేవా కార్యక్రమాలు

అభినందనీయం

ఇందుకూరుపేట, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : ఎస్‌వీ వ్యవసాయ కళాశాల తిరుపతి ఆధ్వర్యంలో ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామంలో గత ఏడు రోజులుగా జరుగుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం ఆదివారం నాటితో ఘనంగా ముగిసింది. సేవా కార్యక్రమాలు, ముగింపు రోజున విద్యార్థులు అందరూ కలిసిప్రధాని నరేంద్ర మోడీ ప్రసం గించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఈఏడు రోజులు మీరు కొత్తూరు గ్రామంలోచేసిన సేవ అభినందనీయమని, పుస్తకాల్లో చదువుకున్న జ్ఞానాన్ని క్షేత్ర స్థాయిలో రైతులకు వివరించడంలో మీరు విజయంసాధించారు. ఈ అనుభవం మీ భవిష్యత్తులో మంచి గా ఎదగడానికి తోడ్పడుతుందని తెలియజేశారు. ప్రొఫెసర్ ఎం.ప్రదీప్ మాట్లాడుతూ గ్రామ వికాసమే దేశ వికాసం. మన విద్యార్థులు గ్రామస్తులతో కలిసి మమేకమై, ఈ వారం రోజులు వివిధ కార్యక్రమాలు నిర్వహించినందుకు వివిధ పద్దతులపై అవగాహన కల్పించడం సంతోషకరం అని అన్నారు. ముఖ్యంగా ఈ రోజు మన్‌కీ బాత్ వినడం ద్వారా దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంత ఉందో మనకు అర్థమైంది అన్నారు. ప్రొఫెసర్ వాణి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత అలవర్చుకోవాలన్నారు. ఈ వారం రోజుల్లో మీరు చేసిన మొక్కల పెంపకం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు కొత్తూరు గ్రామంలో మార్పుకు నాంది పలికాయన్నారు. ఇంతటి క్రమశిక్షణతో కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థులచే జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంఏర్పాటు

ఉదయగిరి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో గండిపాలెం, వెంగళరావునగర్ గ్రామాలలో ఉదయం ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సాంఘిక, ఆర్థిక సర్వే జరిపి గ్రామాల పరిస్థితులపై అవగాహన పొందారు. ఆ ప్రాంతంలో రైతులు వేస్తున్న పంటలు, పాడి , సాగు విధానాలపై చర్చించారు. మత్తు పదార్థాలు మద్యపానం సేవించుట వలన కలిగే ప్రమాదాలు, అనారోగ్యం , ప్లాస్టిక్ వినియోగం వలన ప్రకృతికి, నేలకు జరిగే దుష్పరిణామాలు తెలుపుతూ వాలంటీర్లు గ్రామమంతా కలియతిరిగి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారిణి డాక్టర్ సునీత, వెంకటేశ్వర్లు, డాక్టర్ అశోక్, డాక్టర్ సూర్యకళ, సురేంద్ర పాల్గొన్నారు.

జనసేనాని కోలుకోవాలంటూ కాలినడకన వేదగిరికి నేతలు

నెల్లూరు,ఏప్రిల్26 ప్రభాతవార్తవిద్య : జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోనికి రావాలని కోరుకుంటూ ఆదివారం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్యంంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాలినడకన నెల్లూరు రూరల్ పరిధిలోని శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలను కలుపుకుని నేడు పాదయాత్రగా వేదగిరికి రావటం మిక్కిలి సంతోషంగా ఉందన్నారు. తమ అధినేత క్షేమంగా ఉండాలని, త్వరగా కోలుకుని తిరిగి రావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, నాయకులు చిత్తూరు బాలాజీ, విజయ్, రమేష్, మురళీ, ప్రశాంత్, వెంకటేష్, జీవ, మురళీ, ప్రసాద్, ప్రభాస్, శరత్, రాము, యువత, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాపూరులో డిజిల్ కృతిమ కోరత సృష్టించిన బంకుల యజమానులు

..తహశిల్దార్ జోక్యంతో రాత్రి 7 గంటలకు విక్రయాలు

..పెట్రోల్ బంక్‌లపై చర్యలు తీసుకోవాలంటున్న వాహనదారులు

రాపూరు,ఏప్రిల్26ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులో ఆదివారం పట్టణంలో వున్న ఇండియన్ అయిల్, హెచ్‌పి పెట్రోలి యం, బారత్ పెట్రోలియం బంకుల యాజమా న్యం మద్యాహం నుండి పెట్రోల్, డిజిల్ లేవు అంటూ ఎవ్వరికి విక్రయాలు జరపలేదు. దీంతో పెద్ద ఎత్తున వాహనదారులు వందల సంఖ్యలో పెట్రోలు బంకుల ముందు బారులు తీరాయి. అయి తేపెట్రోల్,డీజిల్ ధరలు పెరుగుతాయంటూ ముందుగానే వారు వీటిని బ్లాక్ చేసినట్లు తెలిసింది. బంకులలో పెట్రోల్, డిజిల్ పూర్తిస్థాయిలో వున్నప్పటికి వారు బ్లాక్‌లో విక్రయాలు జరిపే చర్యలో బాగంగా అమ్మకాలు నిలుపుదల చేశారు. దీంతో విషయాన్ని రాపూరు తహశిల్దార్ లక్ష్మీనరసింహం దృష్టికి విషయాన్ని తీసుకోని పోవడంతో వెంటనే స్పందించిన తహశిల్దార్ వెంటనే విఆర్‌ఓలను పెట్రోల్ బంకుల వద్దకు సరకు నిల్వలు తనిఖీ చేసేందుకు పంపించారు. దీంతో విఆర్‌ఓ రాజేశ్వరీ పెట్రోల్ బంకుల వద్దకు చేరుకోని వారి సరకు నిల్వల విషయం ఆరా తీయడంతో వారు రాత్రి 7 గంటలకు తిరిగి విక్రయాలు మొదలు పెట్టారు. దీంతో సమస్యను వెంటనే పరిష్కరించిన తహశిల్దార్‌ను పలువురు ప్రశంసిస్తున్నారు. పలువురు వాహనదారులు బంకులోని సిబ్బందితో వాదనకు దిగారు. మద్యాహ్నం నుండి అయిల్ లేదు అని విక్రయాలు అపిన మీకు ఇప్పుడు ఎలా అయిల్ వచ్చింది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాపూరులో అయిల్ విక్రయాల కోలతలలో కూడా పెద్ద ఎత్తున తేడాలు వున్నట్లు వాహనదారులు ఆరోపిస్తున్నారు. రాపూరులోని పెట్రోలు బంకులపై అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పౌరసంభందిత అధికారులు స్పందించి, ఆదివారం మద్యాహ్నం నుండి డిజిల్,పెట్రోలు బంకులలో వున్నప్పటికి విక్రయాలు నిలుపుదల చేసిన బంకుల యాజమాన్యంపై కేసులు నమొదు చేసి చర్యలు తీసుకోని ఇటువంటి సంఘటనలు తిరిగి పునరావృత్తం కాకుండా చూడాలని కోరుతున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే బంకులు సీజ్ చేస్తాంబంకులలో డిజిల్,పెట్రోలు నిల్వలు వున్నప్పటికి కృతిమ కోరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోని కేసులు నమొదు చేయడంతో పాటు సంబందిత బంకులను సీజ్ చేస్తామని తహశిల్దార్ లక్ష్మీనరసింహం హెచ్చరించారు.

వైఈఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

నెల్లూరు,ఏప్రిల్26 ప్రభాతవార్త విద్య : ఆంధ్రప్రదేశ్ యాదవ ఎంప్లాయిస్ సొసైటీ (వైఈఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం తాడేపల్లి,అమరావతిలోని రాష్ట్ర కార్యాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఈఎస్ ఫౌండర్,రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతు యాదవ ఎంప్లాయిస్ అందరిని ఏకం చేసి అన్నీ జిల్లాల్లో యాదవులను ఒకే తాటిపైకి తీసుకురావటం తమ సొసైటీ ప్రధాన లక్ష్యమన్నారు.రాష్ట్రంలోని అన్నీ జిల్లాల్లో తమ సొసైటీని బలోపేతం చేయటం కోసం అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు.యాదవులను అన్నీ విదాల ఆదుకునేందుకు,వారి హక్కుల పరిరక్షణ కోసం పాటుపడతామన్నారు. ఈ అకడమిక్ ఇయర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల పంపిణీ, సొసైటీ ఆర్థిక నివేదిక ప్రకటన, జిల్లాల వారీగా శాఖలను వేగంగా అభివృద్ది చేయటం , తదితర అంశాలను త్వరలో నిర్వహించనున్నామన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం నిర్వాహకులు బి.అప్పలరావు, మండల్ ట్రస్ట్ చైర్మన్ ఆల వెంకటేశ్వర్లు లు మాట్లాడుతు యాదవ ఎంప్లాయిస్ సొసైటీ తమ పూర్తి మద్దతు ఉంటుందని, సొసైటీ నిర్మాణంలో జిల్లాల్లో నిర్వహించే అన్నీ కార్యక్రమాలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. అనంతరం నూతన కమిటీలో రాష్ట్ర వర్కిగ్ ప్రెసిడెంట్‌గా లింగమూర్తి యాదవ్, గుండుబోయిన శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్ష్యురాలిగా పద్మయాదవ్,వారాధి వెంకటరమణను రాష్ట్రనిర్వహణ కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రమేష్‌యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నెల్లూరులో గర్జించిన బీసీలు:

చట్టసభల్లో 50 రిజర్వేషన్లే లక్ష్యం

ఆర్.కృష్ణయ్య జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు రాష్ట్ర ఇంచార్జి యలగాల నూకణమ్మ , రాష్ట్ర అధ్యక్షుడు వై.నాగేశ్వరావు

నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం స్థానిక నెల్లూరు నగరంలోని కొండాయపాలెం వద్ద గల యాదవ ట్రస్ట్ భవన్ నందు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "బీసీ భారీ సదస్సు" అత్యంత విజయవంతమైంది. సుమారు 3000 మందికి పైగా ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో బీసీల రాజకీయ, సామాజిక హక్కులపై కీలక తీర్మానాలు చేశారు.

ముఖ్య అతిథుల ప్రసంగాలు: ఆర్.కృష్ణయ్య జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో బీసీలకు 50 రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీ మహిళా బిల్లు పై తాను స్వయంగా చర్చిస్తానని, బీసీల వాణిని వినిపిస్తానని హామీ ఇచ్చారు.

బీదా మస్తాన్ రావు రాజ్యసభ సభ్యులు ప్రధాన మంత్రి మోదీ గారు బీసీ వర్గానికి చెందిన వారు కావడం మన అదృష్టమని పేర్కొన్నారు. ఓబీసీ మహిళా కోటాను ఖచ్చితంగా ఆమోదింపజేయాలని, అలా జరిగినప్పుడే చట్టసభల్లో బీసీ మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని ఆకాంక్షి ంచారు.

యలగాల నూకణమ్మ యాదవ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు: పార్లమెంట్ లో ఓబీసీ మహిళా బిల్లు ఆమోదం పొందితేనే మహిళలు నిజమైన చైతన్యవంతులు అవుతారని, అప్పుడే వారికి రాజకీయంగా సరైన గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాసులు యాదవ్ నేతృత్వంలో కోలాట ప్రదర్శనలతో ఆర్.కృష్ణయ్య కి ఘనంగా స్వాగతం పలికారు బీసీ కుల సంఘాల నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చినందుకు జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాసు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నడవడి ముత్యం గౌడ్,బొమ్మి నాగకిషోర్ రాష్ట్ర కార్యదర్శులు కోసూరు వెంకటసుబ్బయ్య గౌడ్ వైనక్కల శ్రీనివాస యాదవ్ వెంకటజ్యోతి కిషోర్ యాదవ్, డి ఎ లక్ష్మి యాదవ్, ఇందిరా, లక్ష్మి, పి. భార్గవి కె.జాన్సీ). లక్ష్మి నీ ఆర్.కృష్ణయ్య మరియు వై. నాగేశ్వరావు గయలగాల నూకణమ్మ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పోబ్లోయిన రూప్ కుమార్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరాల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సదస్సు విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఇంచార్జి బి.రమణారాజు గారు ధన్యవాదాలు తెలిపారు

జనగణన సర్వేపై ప్రజలకు అవగాహన

ఆత్మకూరు,ఏప్రిల్26,ప్రభాతవార్త: జనగణన సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులో 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుండి సత్రం సెంటర్ వరకు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. పట్టణ సిఐ గంగాధర్, రవాణాశాఖ అధికారి రాములు, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్‌ల ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు , పట్టణప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. బ్యానర్ చేతబట్టి మున్సిపాల్టీ కార్యాలయం నుండి పట్టణ ప్రధాన రహదారి మీదుగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జనగణన 2027 సర్వేకి ప్రజలు అవగాహన కలిగి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

అల్లూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : అల్లూరు రాజుల వీధిలో లిటిల్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రాన్ని మాల్యాద్రి జనసేన నాయకులు బాబాయ్ దాసిర పోలయ్యలు ప్రారంభించారు. అందరికి చల్లటి మజ్జిగ తాగేందుకు నీరు పంపిణీ చేశారు. చలివేంద్రం నిర్వాహకులు తుమ్మల మధు, తుమ్మల మేఘ వర్షిత్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

నాటి చెంచులకోనే..నేటి పెంచలకోన

ఏప్రిల్ 27 నుండి మే 3 వరకు శ్రీవారి బ్రహ్మోత్సవాలు

రాపూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : పూర్వం చెంచుల కోనగా వున్న క్షేత్రమే నేడు పెంచల కోన క్షేత్రం గా దక్షిణ భార తదేశంలోని ప్రముఖ వైష్ణవాలయాలలో ఒకటిగా పేరుగాం చింది. దుష్టరక్షణ, శిష్టరక్షణకై విష్ణుమూర్తి హిరణ్యకశపుడిని వధించేందుకు ఉగ్రనరసింహ మూర్తిగా స్థంబం నుండి అవిర్భ వించి హిరణ్య కశపుడిని వధించిన అనంతరం కోపంతో అనేక దట్టమైన అడవి ప్రాంతాలు,

కోండకోనలలో సంచరిస్తూ

నవనారసింహ అవతారాలు చేసినట్లు పురాణాల కథనం.

అలా ఉగ్రరూపంతో సంచరిస్తూ స్వామి పెంచలకోన క్షేత్రంలోని అడవులలో సంచరిస్తూ వుండగా చెంచు రాజు కుమార్తె అయిన చెంచులక్ష్మీ తన చెలికత్తెలతో కలసి అడవిలో విహారానికి వెల్లగా ఉగ్రరూపంలో వున్న నరసింహ స్వామిని చూసి ఆమె చెలికత్తెలు భయంతో పరిగెత్తుకుంటూ పారిపోగా చెంచులక్ష్మీ మాత్రం భయపడకుండా తదేకంగా స్వామి వారిని చూస్తుండటంతో ప్రసన్నుడైన స్వామి వారు శాంతించి ఉగ్రరూపం వదలి ఆమెతో చెలిమి చెసి చెంచురాజుకు కప్పం చెల్లించి చెంచులక్ష్మీని పరిణయమాడినట్లు, అనంతరం అమ్మవారిని పెనవేసుకోని ఇక్కడ శిలారూపం దాల్చినట్లు చరిత్ర కథనం,స్వామి వారిని వెతుకుతూ వైకుంతం నుండి ఆదిలక్ష్మీ అమ్మవారు ఇక్కడకు వచ్చి స్వామి వారు మరో వనితతో వుండటం చూసి కోపంతో స్వామికి అల్లంత దూరంలో కణ్వనది పైభాగాన శిలారూపం దాల్చినట్లు చెపుతుంటారు. అమ్మవారి ఆలయానికి పక్కనే వున్న వృక్షానికి పిల్లలు లేని వారు మొక్కుకోని గుడ్డతో ఊయల కడిగే వారికి పిల్లలు పుడతారని భక్తుల నమ్మకం. పిల్లలు పుట్టిన అనంతరం ఆ పిల్లలకు పెంచలయ్య, పెంచలమ్మగా నామకరణం చేస్తుంటారు. స్వామి వారి తోలిదర్శనం గోల్లబోయిన స్వామికే ఈ క్షేత్రంలో తోలిసారిగా స్వామి వారు గోర్రెలు మేపుకునేందుకు వచ్చిన ఒక్క గోల్లవాడైన గోర్రెల కాపరికి దర్శనమిచ్చాడు. తాను ఈ ప్రాంతంలో వున్నట్లు గ్రామంలోకి వెల్లి పెద్దలకు చెప్పాలని గ్రామంలోకి వేల్లేవరకు వెనుకకు చూడకుండా వెళ్ళాలని ఆ గోర్రెల కాపరికి స్వామి వారు చెప్పాగా అలాగే అని చెప్పిన ఆ గోర్రెల కాపరి కాస్తా ముందుకు వెల్లి స్వామి వారు ఎమి చెస్తున్నారో అన్న ఉత్కంఠతతో వెనుతిరిగి చూడటంతో ఆయన అక్కడే శిలగా మారిపోయారు. తరువాత స్వామి వారిని అడవిలో చూసిన కోందరు స్వామి వారికి ఆలయం నిర్మించి పూజలు నిర్వహించేవారని సుమారు 850 సంవత్సరాల క్రితం స్వామి వారి గర్భాలయాన్ని నిర్మించివుంటారని ఈ ప్రాంత వాసులు చెపుతుంటారు. స్వామి వారిని తోలిసారిగా చూసి శిలగా మారిన గోర్రెల కాపరికి ఆయన శిలగా మారిన ప్రాంతంలో ఒక ఆలయం నిర్మించి ఆయనను గోల్లబోయిన స్వామిగా పిలుస్తుంటారు. ఇప్పటికి ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాల సమయంలో స్వామి వారు ఈ గోల్లబోయిన స్వామి వారి ఆలయం వద్దకు చేరుకోని తోలిగా ఆయనకు దర్శనమివ్వడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. పెంచలకోనలోని స్వామి వారి క్షేత్రపాలకునిగా శ్రీ అభయంజనేయస్వామి వారు స్వామి వారి ఆలయానికి ఎదురుగా వున్న ఆలయంలో వుంటారు.

నవనారాసింహ క్షేత్రాలలో పెంచలకోన 9వ క్షేత్రంగా చెపుతారు. 1970వ సంవత్సరంలో ఈ దేవస్థానం దేవాదాయ శాఖ అధినంలోకి వచ్చినట్లు చెపుతారు. ప్రతి ఏడాది వైశాఖ శుద్ద ఏకాదశి మొదలకుని వైశా ఖ బహుళ విదియ వరకు అరు రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. ఈ బ్రహ్మోత్సవాలకు నెల్లూరు జిల్లా నుండే కాక కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాతో పాటు, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి కూడా లక్షలాధి సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహిస్తుంటారు. ఈ నెల 27వ తేది సోమవారం మే నెల 3వ తేది ఆదివారం వరకు శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను మే నెల నిర్వహించనున్నారు.

బ్రహ్మోత్సవాల వివరాలు 27వ తేది సోమవారం ఉదయం 7.45 గంటలకు స్వామి వారి ఉత్సవ మూర్తులను కాలినడకన పల్లకిపై పెంచలకోనకు తీసుకు వస్తారు. ఉదయం 9 గంటలకు స్వామి వారు గోనుపల్లిలోని గోల్లబోయిన స్వామి వారికి తోలి దర్శనం,మద్యాహ్నం 1 గంటకు స్వామి వారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం(అభిషేకం),ప్రత్యేక పుష్పాలంకరణ,పట్టువస్త్రాల సమర్పణ, సాయంత్రం 5 గంటలకు స్వామి వారి మూలమూర్తలకు పట్టువస్త్రాల సమర్పణ,పూలాంగిసేవ, సాయంత్రం 6 గంటలకు స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారు. 28వ తేది మంగళవారం ఉదయం శ్రీవార్లకు పట్టువస్త్రాల సమర్పణ, పూలాంగి సేవ, తిరుచ్చి ఉత్సవం,స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు స్వామి వారికి శేషవాహనసేవ, 29వ తేది బుదవారం ఉదయం 8 గంటలకు సరస్వతి అలంకారంలో స్వామి వారికి హంసవాహన సేవ, రాత్రి 10 గంటలకు బంగారు హనుమంత వాహన సేవ, 30వ తేది గురువారం నృసింహ జయంతి సందర్బంగా ఉదయం 8 గంటలకు సింహ వాహన సేవ,రాత్రి 10 గంటలకు స్వామి వారికి అత్యంత ప్రీతిపాత్రమైన బంగారు గరుడ వాహనసేవ నిర్వహిస్తారు. మే నెల 1వ తేది శుక్రవారం ఉదయం 9.50లకు స్వామి వారి తిరుకళ్యాణం, సాయంత్రం 5 గంటలకు రథోత్సవం(తిరుతేరు),రాత్రి 9 గంటలకు గజవాహన సేవ నిర్వహిస్తారు. మే 2వ తేది శనివారం ఉదయం 8కి వసంతోత్సవం, ఉదయం 9 గంటలకు స్వామి వారి చక్రతళ్వార్‌కు చక్రస్నానం, మద్యాహ్నం 1 గంటలకు స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, రాత్రి 7 గంటలకు స్వామి వారి పుష్కరిణిలో తెప్పోత్సవం,రాత్రి 9 గంటలకు అశ్వ వాహన సేవ నిర్వహిస్తారు. రాత్రి 11 గంటలకు ధ్వజస్థంభం వద్ద ధ్వజావరోహణం నిర్వహిస్తారు. దీంతో స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.మే 3వ తేది ఆదివారం ఉదయం 8 గంటలకు స్వామి వారు పెంచలకోన నుండి తిరిగి గోనుపల్లికి చేరుకుంటారు. సాయంత్రం స్వామి వారికి గోనుపల్లిలో గ్రామోత్సవం నిర్వహిస్తారు.

శరవేగంగా ఏర్పాట్లు శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్బంగా ఏర్పాట్లు శరవేగంగా చేస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఉపకమిషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యక్షేణలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి భక్తునికి స్వతరం స్వామి వారి దర్శనం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వారికి కావలసిన, బోజనం, మంచినటీ సౌకర్యాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ర్పాట్లు తుదిదశకు చేరుకున్నట్లు తెలిపారు. ఎండ తగలకుండా చలువ పందిళ్లు,ఎండలకు కాళ్లు కాలకుండా రోడ్డుపై కూల్ పెయింట్‌తో పాటు, పట్టలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భక్తులకు పెద్ద ఎత్తున తాగునీటి సౌకర్యం ఏర్పాటు,టాయిలేట్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే ప్రతి భక్తునికి త్వరితగతిన స్వామి వారి దర్శనం అయ్యే విధంగా చర్యలు చెపడుతున్నట్లు ఆయన తెలిపారు.పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వచ్చి స్వామి వారిని దర్శించుకోని స్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

బ్రహ్మోత్సవాలకు ఉత్సవ కమిటీ ఏర్పాటు కోన దేవస్థానానికి పాలక వర్గంలో లేక పోవడంతో ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ వినతి మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ 15 మందితో బ్రహ్మోత్సవాల విజయవంతానికి సేవా కమిటీని ఏర్పాటు చేశారు. చెన్ను తిరిపాల్ రెడ్డి, పీర్ల సోమయ్య, బోట్ల పూజిత, శ్రీశైలం భార్గవ రామ్, తోట ఉమా, మోదేపల్లి ఇందిర, చీర్ల వెంకటేశ్వర్లు, కిన్నేర నరసింహా రావు, పెమ్మసాని సుగుణమ్మ, మొమిడి దేవిక, ఈతముక్కల సుగుణమ్మ, బోగోలు బాస్కర రెడ్డి, బోంతల పుష్పలత, తురిమెర్ల పెంచలయ్య, ఏకసిరి అంకమ్మలు ఈ సేవా కమిటీలో సభ్యులుగా వున్నట్లు ఆయన తెలిపారు.

ఆత్మకూరులో అంగరంగ వైభవంగా నాగారపమ్మ పొంగళ్ళు

ఆత్మకూరు,ఏప్రిల్26,ప్రభాతవార్త: ఆత్మకూరు పట్టణంలోని జెఆర్‌పేటలోని కొలగాని రామయ్య సత్రం ప్రాంతంలోని నాగారపమ్మకు ఆదివారం తుపాకుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పొంగళ్ళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలందరూ ఉదయాన్నే నాగారపమ్మ వద్ద స్నానాలు ఆచరించి పొంగళ్ళను నెత్తిమీద పెట్టుకొని మేళతాళాలు, భాజాభజంత్రీల నడుమ నాగారపమ్మవద్దకు చేరుకొని పొంగళ్ళు పెట్టారు. నాగారపమ్మతల్లీ తమను చల్లగా చూడాలని భక్తులందరూ వేడుకున్నారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఎంతో ఘనంగా పూజలు నిర్వహించారు. రాత్రికి నాగారపమ్మని పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం పాటకచేరీలు, కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో చారుహాసన్, సుధాకర్, మణిబాబు, మోహన్, శ్రీనివాసులు, డి.శ్రీనివాసులు,చెన్నకేశవులు,చంద్ర, డి.కృష్ణయ్య,జె.పెంచలతరుణ్, అధిక సంఖ్యలో మహిళలు, ఆప్రాంతంలోని ప్రజలు పాల్గొన్నారు.

ఆవాజ్ రాష్ట్ర మహాసభ కరపత్రాలు రెండవ రోజు పంపిణీ

ఉదయగిరి, ఏప్రిల్ 26,ప్రభాతవార్త : వచ్చే నెల అనగా మే 9,10వ తేదీలలో నెల్లూరులో జరిగే ఆవాజ్ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలంటూ ఆవాజ్ ఉదయగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. మండల పరిధిలోని బిజ్జంపల్లి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ముస్లిం మైనార్టీ బీసీ, ఎస్సీ,ఎస్టీ హక్కుల సాధన కోసం ఈ మహాసభల్లో ప్రధానమైన చర్చలు జరుగుతాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ సభ్యులు నాయబ్ రసూల్, చిన్న ఫరీద్, ఖాజావలి, షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా నాకాబంది

– వాహనాలు, లాడ్జీలపై ప్రత్యేక తనిఖీలు

నెల్లూరు క్రైమ్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో భాగంగా రాత్రి వేళల్లో వాహనాల తనిఖీలు, లాడ్జి చెకింగ్స్‌ను మరింత కట్టుదిట్టం చేయాలని జిల్లా యస్‌పి డా.అజిత వేజెండ్ల ఆదేశించారు. ఆదేశాలకు అనుగుణంగా ఐపీఎల్ బెట్టింగ్, గంజాయి వినియోగం, అమ్మకాలు తదితర అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. శనివారం అర్ధరాత్రి వరకు జిల్లాలోని కీలక ప్రాంతాల్లో 227 మంది అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నాకాబంది నిర్వహించారు. కూడళ్ళు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, హైవేలు, ప్రవేశ నిష్క్రమణ ప్రాంతాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీలు, లాడ్జి చెకింగ్స్ చేపట్టారు. ఈ నాకాబంది కార్యక్రమంలో భాగంగా వాహనాల తనిఖీలలో ఓపెన్ డ్రింకింగ్‌కు 42 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు 35 కేసులు నమోదు చేయగా, మోటార్ వెహికిల్స్ యాక్ట్ కింద 590 కేసులు నమోదు చేసి మొత్తం రూ. 1,86,550 జరిమానాలు విధించారు. రాత్రి వేళల్లో తనిఖీలను మరింత కట్టుదిట్టం చేసి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగించాలని యస్.పి సూచించారు. లాడ్జి చెకింగ్స్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచి అక్రమ కార్యకలాపాల నివారణకు సమగ్ర తనిఖీలు నిర్వహించారు. క్రైమ్ ప్రోన్ ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల సహాయంతో పర్యవేక్షణ కొనసాగిస్తూ ఓపెన్ డ్రింకింగ్, గంజాయి వినియోగం, పేకాట, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, దొంగతనాలు వంటి నేరాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. అంతర్ జిల్లా సమన్వయంతో సమాచారం మార్పిడి చేసుకుంటూ జిల్లా సరిహద్దుల్లో పటిష్టమైన వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్, డయల్ 100/112 లేదా కంట్రోల్ రూమ్ నంబర్ 9392903143కు సమాచారం ఇవ్వాలని పోలీసు అధికారులు సూచించారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : గూడూరు పట్టణం గాంధీనగర్ ప్రాంతానికి చెందిన జి. సాయి ప్రసూన సిఏంఏ, క్యాట్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 10వ ర్యాంక్ సాధించి గూడూరు డివిజన్‌లో మొదటి స్థానాన్ని సంపాదించింది. అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు వేగూరు రాజేంద్ర ప్రసాద్, ప్రతాప్ ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న గూడూరు ఎమ్మెల్యే పాశ్శి సునీల్ కుమార్ విద్యార్థిని అభినందించి యాభై వేలు ఆర్థిక సహాయంను తూపిలి శ్రీనివాసులు ద్వారా అందించారు. ఈ సందర్భంగా వేగూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కష్టపడి చదువుకునే పేద విద్యార్థులకు అండగా ఉంటారని, ఆరోగ్యం బాగాలేని వారికి కూడా ఆర్థిక సహకారం అందిస్తుంటారని పేదల కష్టాలను గమనించి అన్నివిధాలా సహకరిస్తున్న సునీల్ కుమార్ కి అందరూ అండగా నిలవాలని కోరారు. ప్రసూన లాంటి విద్యార్థిని ఎమ్మెల్యే కోరిక మేరకు బాగాచదివి ఉన్నత స్థానాన్ని చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, తూపిలి శ్రీనివాసులు, అల్లూరు సారధి, చెంచు నారాయణ, తూపిలి ప్రకాశం, ప్రతాప్, అల్లం సాయి, జయపాల్, చిల్లకూరు శ్రీనివాసులు, అడపాల రవికుమార్, చిల్లకూరు రవి, వెంకటరమణ, పురుషోత్తం, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్మహత్య

కోట,ఏప్రిల్ 26 ప్రభాతవార్త : కోట మండలం ఉత్తమనెల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న బల్లి ప్రసాద్(54) ఆదివారం విద్యానగర్‌లోని పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.బల్లి ప్రసాద్ ఆదివారం ఉదయం టిఫిన్ తీసుకొస్తాని బైక్‌లో వేళ్లాడు. ఆమేరకు విద్యానగర్ సమీపంలో తెలుగుగంగా కాలువ వద్ద చెట్ల మధ్య మంటల్లో శవామై కనిపించారు. మధ్యాహ్నం వరకు స్నేహితులు ప్రసాద్ ఆచూకీ కొరకు విస్త్రంతగా గాలించారు. సాయంత్రం చెట్ల మధ్య మృతి చెంది ఉండటాని గమనించారు. ఆయనకు తన భార్య పలు సార్లు ఫోన్ చేసినా ఫోన్ స్వీచ్ ఆఫ్‌ని వచ్చింది. ఫోన్ కూడా మంటల్లో కాలిపోయింది.గత ఆరు నెలల నుంచి ఒంట్లో ఏదో బాగలేదని ఆందోళన చెందుతూ ఉండేవారని, భయపడుతూ డిప్రెషన్‌లోకి వేళ్లారని చెప్పారు. ఈక్రమంలో రెండు రోజులగా క్రితం తన ఇంట్లో ఉన్న పెట్రోల్ క్యాన్ తీసుకేళ్లి పెట్రోల్‌ను క్యాన్‌లోని నింపుకుని వచ్చారని చెబుతున్నారు. పెట్రోల్ కొరతగా కారణంగా ఇంట్లో వాడుతున్న బైక్‌లకు పెట్రోల్ అవసరమని పెట్రోల్ తీసుకొచ్చారని చెబుతున్నారు. అయితే ఆయన భార్య పెట్రోల్ క్యాన్ ను ఖాళీ చేసి శుభ్రంగా కడిగి పెట్టింది. ఎస్ఐ పవన్ కుమార్ సంఘటన స్దలాని పరిశీలించారు. ఆయన భార్య దైవకృపా కూడా నెల్లూరుపల్లి కోత్తపాళెం గ్రామంలోని ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయరాలుగా పని చేస్తుంది.వారికి ఒక కుమూరుడు స్టాఫ్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. మరో కుమార్తె ఫైనల్‌ఇయిల్ ఇంజినీ రింగ్ చదువుతోంది.మృత దేహన్ని పోస్టు మార్టం నిమిత్తం కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఎస్ఐ పవన్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం తెలుసుకున్న సహచార ఉపాధ్యాయులు కోట ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతుడు ప్రసాద్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని విలపించారు. ఏంతో సౌమ్యదుని అందరితో ఆప్యాయంగా ఉండేవారని చెప్పకొచ్చారు.

శ్రీసీతా సమేత కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వింజమూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త : వింజమూరు మండలం రావిపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతా సమేత కోదండరామస్వామి బ్రహ్మోత్స వం వేడుకలు ఆదివారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజున అంకు రార్పణ సందర్భంగా ధర్మకర్త దంతలూరు వెంకటేశ్వ రరావు రమా దేవిద ంపతులు పూజా కార్యక్రమాలను ప్రత్యే కంగా జరిపించారు. స్వామివారికి ఉద యాన్నే ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరిపించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగిం చారు. సోమవారం గరుడ సేవ, మంగళవారం కళ్యాణోత్స వం నిర్వహింపబడుతుందని ఆలయ భక్తబృందం తెలియజేశారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కార్యక్రమాలలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించి పునీతులు కాగలరని కోరుకున్నారు.

ప్రభుత్వం అండగా.. సాధికారత మెండుగా

– జీవనోపాధుల రుణ ప్రణాళిక సర్వే

కోట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : మహిళల జీవనో పాధి మెరుగుపరిచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్వయం సహాయక సంఘా లకు పెద్దఎత్తున రుణాలు ఇవ్వడంతో పాటు వాటి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా చొరవ తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు ఉన్న పథకాల్లో పలు మార్పులు చేసి ఎక్కువ లబ్ధి చేకూర్చే విధంగా ప్రణాళిక రూపొందించింది. ప్రతి సభ్యురాలికి ఉపయోగపడేలా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరానికి రుణ జీవనోపాధుల ప్రణాళిక పేరుతో ప్రభుత్వం అన్ని గ్రామాల్లో సర్వేకి శ్రీకారంచుట్టింది. వ్యవసాయం, ఉద్యానం, ట్రేడింగ్ రంగం, చేపల పెంపకం, హస్తకళలు, చేతివృత్తులు తదితర 20 రంగాల్లో సుమారు 180 రకాల వ్యాపారాలు చేసుకునేందుకు అవకాశం కల్పించారు.సంఘాల్లో ఉన్న ప్రతి సభ్యురాలికి వ్యక్తిగతంగా రుణం పొందేందుకు వీలు కల్పించారు. సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతూ కనీసం 10వ తరగతి చదువుకుని పనిలో చురుగ్గా ఉండే మహిళలను ఈ-నారి పిఆర్‌పిలుగా నియమించారు. వీరు తమకు కేటాయించిన గ్రామాల్లో సంఘ సభ్యుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. మొబైల్ లాగిన్ ద్వారా ఈ ప్రక్రియ జరుగుతుంది. గతం కంటే భిన్నంగా సర్వేలో వచ్చిన వివరాల ఆధారంగా మంజూరైన రుణాలను బ్యాంకుల నుంచి నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేస్తున్నారు.

జనగణనకు సంబంధించిన 5కెరన్ కార్యక్రమం

కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : కావలి పురపాలక సంఘంనకు సంబం ధించిన 2027జనగణనలో భాగ ముగా కావలి పురపాలక సంఘ కమిష నర్ జి.శ్రావణ్‌కుమార్ ఆధ్వ ర్యంలో ఆదివారం కావలి ట్రంకురోడ్డు నందు గల ఐకాన్ సెంటర్ నుంఇడి మద్దూరుపాడు వరకు జనగణ నకు సంబంధించి ప్రజలకు అవగాహన కోసం 5కెరన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సి పల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్ జనగణన కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సి పల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర వసతిగృహము నందు ఆత్మీయ సమ్మేళనం

బిట్రగుంట, ఏప్రిల్ 26ప్రభాతవార్త : ప్రభుత్వబాలుర వసతిగృహం బిట్రగ ంట నందు, పూర్వవిద్యార్థుల వద్దె సంపూర్ణ, జ్యోతి బాలంకులు ఆధ్వర్య ంలో 1988నుండి 1993సం లలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలబిట్రగుంట నందు ఇతరప్రాంతములనుండి, బాల, బాలికలు విద్యను అభ్యసిస్తూ మరియు ప్రభు త్వ, ఎస్సీ,బీసీ బాలుర బాలికల హాస్టళ్ళలోలలోప్రవేశం పోంది,ఒకరినొకరు సోదర,సహోదరిలుగఎంతో ఆత్మీయ, అనురాగములతో,గడిపిన మరువలేని, మరపురాని మధుర క్షణములను,గత స్మృతులను గుర్తుచే సుకోవాలనే మంచి ఆత్మీయ సంకల్పముతో,ప్రస్తుతం, అందుబాటులో ఉన్న విశ్రాంత వసతిగృహ సంక్షేమా ధికారులు,4వ తరగతి సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులతో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో గత స్మృతులు, ప్రేమ, అభిమానం, గౌరవం, ఆత్మీయత, అనురాగ ముులను, గుర్తు చేసుకొంటు,ఆనందో త్స వాలమధ్యన ముచ్చటించుకోవడం, గుర్తు చేసుకోవడం జరిగింది. విశ్రాంత బిసిహాస్టల్ వసతిగృహ సంక్షేమాధికారి ఎస్.కె . బాష, రాష్ట్ర హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, ఈదూరువిజయ్ కుమార్ ప్రసంగిస్తు... ఆరోజుల్లో విద్యార్థిని, విద్యార్థులలో క్రమశిక్షణ, ఉపాధ్యాయులు, సంక్షేమాధికారులు,4వతరగతి సిబ్బందిలో.. ఒక బాధ్యత, సేవాభావం పుష్కలంగాఉండేవని,విద్య తో వస్తుంది వివేకం, వివేకం,తెస్తుంది సౌభాగ్యం అనే వినాదంతో 10వ తరగతిలోమంచి ఫలితాలు సాధించాలి అనె దృఢ సంకల్పం తో బాధ్యతలు నిర్వహించేవారని,గత స్మృతులను గుర్తు చేసుకోవడం జరిగింది పై కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమాధికారి మొగిలి అనిత, సుగుణమ్మ, మరియు పూర్వ విద్యార్థులు, విద్యార్థినులు, శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేసారు.

బుచ్చిలో 5 కె రన్

బుచ్చి ఏప్రిల్ 26 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం పరిధిలో మే 1 నుండి 31 వరకు జరగనున్న జనగణన కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మున్సిఫల్ చైర్‌పర్స న్ మోర్ల సుప్రజా మురళీ ఆధ్వర్యంలో 5 కె రన్ నిర్వహించారు. జొన్నవాడ రోడ్డు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ పరుగులో మున్సిఫల్ అధికారులు, ప్రజాప్రతినిదులు, సిబ్బంది, ఉత్స హంగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా మున్సి పల్ కమీషనర్ చిన్నబాబు మాట్లాడుతు మే నెల మొత్తం జరిగే జనగణన ప్రక్రియలో ప్రజలందరు భాగస్వాములు కావాలని కోరారు. ఇంటింటికి వచ్చే గణన సిబ్బందికి ప్రజలు పూర్తి సమాచారాన్ని అందించి వారితో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సరైన గణాంకాల ద్వారానే ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికి అందుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు , వైస్ మున్సి పల్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కౌన్సి లర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, కౌన్సి లర్ రాచూరు సత్యనారాయణ, కౌన్సి లర్ నాగరాజు,స్వర్ణవార్డు సిబ్బంది,మెప్మా సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

కోట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : కోటలో ఆదివారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్‌కెబి చికెన్ మార్కెట్ వద్ద రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షేక్ జలీల్ అహ్మద్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహి ాస్తు న్నట్లు తెలిపారు. నీళ్లలో చల్లదనం –మనసుల్లో మంచితనం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వేసవి దృష్ట్యా ఎండలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయని తెలిపారు. ప్రజల సౌకర్యార్థాం శ్యామసు ందం ాపురం, కోట క్రాస్‌రోడ్డు వద్ద మరో రెండు చలివేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల ప్రజలు వ్యాపార కేంద్రమైన కోటకు వస్తుంటారని, ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ జెమ్మి ప్రసాద్, పసుపులేటి కిషోర్, షంషుద్దిన్ పాల్గొన్నారు.

ప్రజా విజ్ఞప్తుల దినాన్ని వినియోగించుకోండి : తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి

కొడవలూరు,ఏప్రిల్ 26 ప్రభాతవార్త: మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు నేరుగా అధికారులను కలిసి తమ సమస్యలను వినిపించే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు.భూమి, రెవెన్యూ, పింఛన్లు, రేషన్, నివాస పత్రాలు, పాస్‌బుక్కు, ధరణి సంబంధిత సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ వినతిపత్రాలను సమర్పించవచ్చని చెప్పారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.ప్రజలు అవసరమైన పత్రాలతో హాజరై తమ సమస్యలను స్పష్టంగా వివరించాలన్నారు. ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడమే ఈ వేదిక లక్ష్యమని తహశీల్దార్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు

మూడేళ్లుగా తాత్కాలికంలోనే తహశీల్దార్ కార్యాలయం

కొడవలూరు,ఏప్రిల్ 26 ప్రభాతవార్త: మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం సమస్య సంవత్సరాలుగా అలాగే కొనసాగుతోంది. గత ప్రభుత్వ కాలంలో కార్యాలయాన్ని తాత్కాలికంగా ఇరిగేషన్ భవనానికి మార్చారు. అయితే అప్పటి నుంచి ఇప్పటికే మూడేళ్లు గడిచినా పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడంలేదు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా, శాశ్వత భవనం నిర్మాణంపై ఎలాంటి చొరవ కనిపించడంలేదు.దీంతో కార్యాలయం తాత్కాలిక భవనంలోనే కొనసాగు తోంది.తగిన గదులు లేకపోవడంతో రెవెన్యూ సంబంధిత రికార్డులను భద్రపరచడంలో అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాలీచాలని గదుల్లోనే విధులు నిర్వహించాల్సి న పరిస్థితి నెలకొంది. ముఖ్యమైన రెవెన్యూ శాఖకు సంబంధించిన కార్యాలయం ఇలా నిర్లక్ష్యయానికి గురవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. శాశ్వత భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు .ఇక పాత కార్యాలయ భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుని, ప్రాంగణంలో చెట్లు, పొదలు పెరిగి విషపురుగులకు నిలయంగా మారింది.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కావలి ఎమ్మెల్యే

కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : కావలి పట్టణానికి చెందిన చీదెళ్ళ మస్తాన్, సునీత దంపతులు కుమార్తె శ్రీసాయి వైష్ణవి వివాహ రిసెప్షన్ కార్యక్రమం కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కళ్యాణ మండపంలో శనివారం రాత్రి జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ కార్యక్ర మంలో కవాటి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటపర్తి రమేష్, టిడిపి నాయకులు తిరువీది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఎస్‌సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మనోజ్

కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ ఎస్‌సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కటకం మనోజ్‌కుమార్‌ని నియ మించడం జరిగింది. నెల్లూరులోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఆది వారం జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఎస్‌సి మోర్చా అధ్యక్షులు పరుశురాం అధ్యక్షతన జరిగిన ఎస్‌సి మోర్చా జిల్లా అధికారుల సమావేశంలో కావలి పట్టణానికి చెందిన బిజెపి నేత కటకం మనోజ్‌కుమార్‌ని ఎస్‌సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రకటించడం జరిగింది. ఈసందర్భంగా పలువురు ఆయనను అభినందించడం జరిగింది. అనంతరం మనోజ్‌కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అప్పగించిన బాధ్యతకి న్యాయం చేస్తానని తెలిపారు.

విద్యానగర్‌లో డీజిల్ కోసం వాహనాల బారులు

కోట,ఏప్రిల్ 26 ప్రభాతవార్త : పశ్చిమాసి యుద్ధ ప్రభావం ఆటోవాలాలు.. వ్యవసాయ, ఆక్వా ప నులపైనా ప్రభావం చుపుతోంది. ఆదివారం డీజల్ కోసం వాహనాలు వెళ్తుంటే సిబ్బంది వెనక్కి పంపుతున్నారు. కొద్దిపాటి నిల్వలు ఉన్న బం కుల వద్ద వాహనాలు బారులు తీరుతున్నాయి. ఇధనం దొరుకుతుందో లేదోనని వాహనదారుల ప్రస్తుత అవసరానికి మించి ముందుగానే డీజిల్ ,పెట్రోల్ పోయించుకుంటున్నారు. కోట మండలం విద్యానగర్‌లోని డీజిల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోల్ బంకుల వద్ద గంటల తరబడి బారులు తీరారు. పెట్రోల్,డీజిల్ దొరకదు అనేభయంతో వాహనదారుల్లో ఆందోళన నెలకొంది.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ ,డీజిల్ కొరత లేదని ప్రకటిస్తున్నా బంకు యజమానులు మాత్రం నో స్టాక్ బోర్డులు పెట్టడంతో అంత్యరం ఏమిటిని ప్రశ్నిస్తున్నారు. డీజిల్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ చెబుతున్న క్షేత్ర స్దాయిలో అమలు కావడంలేదని వినియోగారులు ఆరోపిస్తున్నారు. బంక్‌ల వద్ద గొడవలు జరగకుండా పోలీసులతో సమన్వయం చేసుకోవాలని మంత్రి మనోహర్ సూచించినా విద్యానగర్‌లోని ఒ పెట్రోల్ బంకు వద్ద రోడ్డు పై రాకపోకలు కూడా స్తంభించిపోయాయి. ఇక్కడ పోలీసులు ఎవరూ కనబడలేదు. ఈ సందర్భంగా బంకు యాజమాని చేవూరి పద్మవతి మాట్లడుతూ తమకు 5 వేల లీటర్ల డీజిల్ వచ్చిందని చెప్పారు. ఒక క్రమ పద్దతిలో వాహనదారులు వస్తే అందరికి సర్దుతామని చెప్పారు. విఆర్ఒ సమక్షంలో వాహనదారులకు డీజిల్ పట్టడం జరిగిందని తెలిపారు.

గ్యాస్ కష్టాలు తగ్గిన వెంటనే ప్రారంభమైన ఆయిల్ కష్టాలు

కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త : యుద్ధం ప్రభావంతో ఇప్పటివరకు ప్రజానీకం గ్యాస్ కొరతతో అష్టకష్టాలు పడ్డారు. తీరా అది కాస్త సర్దుమణిగే సరికి ప్రస్తుం డీజిల్, పెట్రోల్ నో స్టాక్ అంటూ పెట్రోల్ బంక్ యాజమానులు చెప్పడంతో కోవూరు నియోజ కవర్గంలోని పలు పెట్రోల్ బంక్‌లలో వాహనదారులు, రైతులు సహా అన్ని వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారు. ఇక డీజిల్ పెట్రోల్ రాదనే వార్తలు దావా ళంగా వ్యాపించడంతో అన్ని పెట్రోల్ బంక్‌లు వాహ నాలతో నిండిపోయాయి. కోవూరు నియోజకవర్గ పరిధిలోని పెట్రోల్ బంక్‌లలో డీజిల్ , పెట్రోల్ కోసం వాహనాలు బారులు తీరాయి.పలు ప్రాంతాల్లో ఈ వాహనాల కారణంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో పోలీసులు వెళ్లి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని పెట్రోల్‌బంక్‌లలో ద్విచక్ర వాహనా లకు 200 రూపాయలకు మాత్రమే పెట్రోల్ పట్టడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధి.కారులు స్పందించి ఆయిల్ కష్టాలపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని వినియోగదారులు కోరుతున్నారు.

నేడు ఎరువుల దుకాణాలు బంద్

కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలు సోమవారం నిరవధికంగా బంద్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ శేషాద్రి తెలిపారు. మహారాష్ట్రలో ఇన్‌పుట్ డీలర్స్ అసోసియేషన్ నిరవధిక బంద్ చేస్తున్నారని, వారికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ ఫర్టిలైజర్స్ డీలర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు జిల్లా అసోసియేషన్ సూచనలతో కోవూరు మండలంలోని అన్ని ఎరువుల దుకాణాదారులు సోమవారం బంద్‌కు సహకరించాలన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు తమకు సహకరించాలని ఈసందర్భంగా పేర్కొన్నారు.

వైభవంగా నూతన రథానికి పూజలు

కోవూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా దేవస్థాన పాలకవర్గం ప్రత్యేకంగా చొరవ తీసుకుని భక్తుల సహకారంతో సుమారు 4 లక్షలు విలువ చేసే నూతన రథాన్ని ఇటీవల తయారు చేయించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ఆంజనేయ స్వామి దేవసా ్థనంలో ఈ రథానికి సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం అక్కడి నుంచి శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వరకు రథంలో అమ్మవారిని ఉంచి మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రదాన రహదారిలో భక్తులు రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతినిచ్చారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్. రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్ బాబు, ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్యపాల్గొన్నారు.

ఇదిగో గుంట.. అదిగో కారు - పట్టించుకునే వారు ఎవరు?

:నిత్యం ప్రమాదాలే.. అధికారుల నిరక్ష్య్ం

కొడవలూరు,ఏప్రిల్ 26 ప్రభాతవార్త: నెల్లూరు నుంచి అల్లూరు వైపు టపాతోపు మీదుగా కొడవలూరుకు వెళ్లే ప్రధాన రహదారిలో కాలవ బ్రిడ్జి వద్ద ఏర్పడిన భారీ గుంత వాహనదారులకు ప్రాణహానిగా మారింది. ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, సమస్యను పట్టించుకునే అధికారులు కనిపించడం లేదు.కొద్దిరోజుల క్రితం గుంతను తప్పించబోయిన ఓ కారు అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లిన ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తూ ప్రాణనష్టం తప్పినా, ప్రమాదాల భయం మాత్రం అలాగే కొనసాగుతోంది. ముఖ్యంగా రాత్రి సమయంలో గుంత కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ రహదారిపై నిత్యం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సంచరిస్తున్నప్పటికీ, మరమ్మతులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం స్థానికుల ఆగ్రహానికి దారితీస్తోంది. వెంటనే స్పందించి గుంతను పూడ్చి రహదారిని సరిచేయాలని వాహనదారులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఇందిరమ్మ కాలనీ పరిసరాలు పరిశుభ్రం

కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : ఎండాకాలం వచ్చిందంటే ఎంతో సంతోషంగా పిల్లలు ఆడకు ంటూ కాలం గడుపుతారు కానీ కావలి ఇందిరమ్మ కాలనీలో ఉండే విద్యార్థులు మాత్రం ఎవరో వస్తారు. ఏదో చేస్తారు అని ఎదురు చూడకుండా తమ కాలనీలోని పరిసరాలను ఆదివారం శుభ్రం చేసుకోవడం జరిగింది. కాలనీలోని సమస్యలతో మాకెందుకులే అనుకోకుండా కాలనీలోని పెద్దలు పరిశుభ్రత గురించి పట్టించుకోకపోయినా కాలనీలోని పిల్లలు మాత్రం కాలనీలోని సమస్య లను కొంతమేర అయినా పరిష్కరిం చుకుం టామని కాలనీకి వెళ్ళే సిసిరోడ్డుకు ఇరువైపులా ముళ్ళ చెట్లతో మూసుకుపోయి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నందున పెద్ద మనస్సు తో ఆలోచించి ముళ్ళ చెట్లను తొలగించడం ఒకటే కాకుండా సమాజం పట్ల అవగాహన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడ వంటివి నేర్చుకోవాలని పిల్లలు తల్లిదండ్రులు చెప్పడం గర్వించదగిన విషయమని స్థానిక 16వ వార్డు ఐటిడిపి అధ్యక్షులు రవి కొర్రపాటి తెలిపారు. ఈసందర్భంగా కాలనీ పలువరు అభినందించారు. ఈ కార్యక్రమంలో జువ్వలదిన్నె మణికంఠ, కండ్లగుంట సాయిప్రణీత్, చాకలికొండ శ్రీకాంత్, చిలకపాటి మోక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పార్క్ లాడ్జిని తనిఖీ చేసిన ఇన్స్‌పెక్టర్ గిరిబాబు

కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా ఎస్‌పి అజిత్ వేజెండ్ల అదేశాల మేరకు శనివారం రాత్రి కావలి రెండో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్‌పార్కు లాడ్జిని కావలి రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గిరిబాబు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి లాడ్జ్ రికార్డ్స్‌ను పరిశీలించారు. అనంతరం ప్రతి రూమును క్షుణ్ణ ంగా పరిశీలించి అనుమా నాస్పద వ్యక్తులు ఎవరైనా ఉన్నా రా లేరని ఆరా తీశారు. మద్యం సేవిస్తున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ తనికీల్లో రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

40 బియ్యం బస్తాలు 30 చీరలు పంపిణీ చేసిన బలిజ సంక్షేమసంఘం

కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : బలిజ సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో కావలి పట్టణంలోని సంఘం కార్యాలయం నందు ఆది వారం 40 మంది వితంతువులకు ఒకొక్కరికి 25కేజీల బియ్యం బస్తా స్థానిక ఆర్టీసి బస్టాండుకు వెనుక వైపున ఉన్న చర్చిలో 30మంది పేద మహిళలకు చీరలను బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట వెంకటశేషయ్య చేతుల మీదుగా ఉచి తంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు అలహరి నాగేశ్వరరావు, పసుపు లేటి శ్రీనివాసులు, నున్న సచిదానందం, యాదాల హరిబాబు, గరికల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కోదండరాముని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో వైశాఖ శుద్ధ దశమి ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల అంకురార్పణ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పున: నిర్మాణ ధర్మకర్త కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి దంపతులు , మాజీ చైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

వేడుకగా శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 14 వవార్షికోత్సవం

బుచ్చి ఏప్రిల్ 26 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని చెల్లాయపాళెం గ్రామంలో వెలసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో 14వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికికాగడాహారతి, విఘ్నేశ్వరపూజ, అభయాంజనేయస్వామి పూజ,దునిపూజ, సాయిబాబాకు విశేషపూజ, గణపతిహోమం,శ్రీసాయి హోమం, పూర్ణాహుతి, మహానివేదన, మధ్యాహ్న హారతి తదుపరి తీర్ధ ప్రసాద వితరణ చేశారు. మధ్యాహ్న హారతి తరువాత భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. బాబా మందిరం సాయినామ సంకీర్తనలతో మారుమ్రోగింది. శ్రీషిరిడి సాయిబాబా మందిరం వ్యవస్థాపకులు దివంగత పంచేటి బాస్కర్‌రావు, మణెమ్మ,కాగా వ్యవస్థాపక కుటుంబసభ్యులు పివి నారాయణరావు,శైలజా, పర్యవేక్షించగా కార్యనిర్వాహకులుగా పి.వివిస్‌నాయుడు ఉషారాణి, బాలమురళీకృష్ణ, దుర్గాభవానీ వ్యవహా రించారు. కార్యక్రమానికి సహకారం అందించిన వారు పంచేటి ప్రసాద్‌రావు, లక్ష్మీలు,భక్తులు పాల్గొన్నారు.

సంగంలో వేడుకగా హనుమాన్ శోభాయాత్ర

సంగం ఏప్రిల్ 26 ప్రభాతవార్త ఘనంగా హనుమాన్ శోభాయాత్ర జరిగింది. సంగం టౌన్ కాషా జెండాలతో రెపరెపలాడింది. వందలాది బైకులుతో అద్భుతంగా శోభాయాత్ర సాగింది. హనుమాన్ శోభాయాత్ర భక్తి,శక్తి ఐక్యతకుప్రతీకగా నిలిచింది. పోలీసుల పర్యవేక్షణలో ప్రశాంతంగా హనుమాన్ శోభాయాత్ర సాగింది.

జన గణనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

నెల్లూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపు సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసు కున్న విపిఆర్ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జనగణన 2027 (Census2027)లో భాగంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సెల్ఫ్ ఎన్యుమరేషన్ (Self-Enumeration) చేశారు. ఆది వారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో కలిసి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వెబ్ సైట్ https://sc.census.gov.in లో తమ వివరాలు నమోదు చేశారు. దేశంలో మొట్టమొదటి సారిగా కేంద్ర ప్రభుత్వం డిజిటల్ విధానంలో జనగణన2027 కార్యక్రమం చేపట్టిందని, ప్రజలందరు బాధ్యతాయుతంగా జనగణనలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి ప్రణాళికలు రూ పొందించేందుకు, నిధులు కేటాయించేందుకు, పథకాలు అందించేందుకు జన గణన కీలకమన్నారు. ఇది దేశాభివృద్ధిలో అత్యంత ప్రాధాన్యతమైన అంశమని వివరించారు. మే 1 నుంచి 30 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటింటికి వచ్చి ప్రజల వద్ద సమాచారం తీసుకుంటారని, ప్రజలందరూ వారికి సహకరించి వివరాలు తెలియజేయాలన్నారు. ఈ సమాచారము అత్యంత గోప్యంగా ఉంటుందని వెల్లడించారు. ప్రజలు ఎన్యు మరేటర్లకు సహకరించి ఇందులో భాగస్వాములు కావాలన్నారు. అభివృద్ధి చెందిన దేశాల తరహాలో ఈసారి మనదేశంలో పూర్తిగా మొబైల్ యాప్ లో జన గణన జరుగుతుందని, ప్రజలు ఏప్రిల్ 30 లోపల వెబ్ సైట్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. జనాభా గణనలో వివరాలు అందించడం వల్ల ఎలాంటి నష్టంలేదని, ప్రభుత్వం నుంచి అందే పథకాలకు ఇబ్బందులు ఉండదని స్పష్టం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ బషీర్, ఏఎస్‌వో రామ్మోహన్‌రావు, ఆర్ఐ చాణక్య తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : రాజ్యసభ సభ్యులు బీదమస్తాన్‌రావు యాదవ్ పర్సనల్ సెక్రటరీ పచ్చబొట్ల లక్ష్మీశ్రీనివాస ప్రసాద్, రేవతి దంపతుల కుమార్తె ఆరుణక్రిష్ణ,లోకేష్ మణికంఠ కుమార్‌ల వివాహం ఆదివారంనెల్లూరులోని ఆర్‌విఎస్ కళ్యాణ మండపంల అంగరంగ వైభవంగా అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వివాహనికి ఆహ్వానితులుగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్, జిల్లా టిడిపి అధ్యక్షులు ఎంఎల్‌సి.బీద రవిచంద్ర, విశాఖపట్టణం కోస్టల్ సెక్యూరిటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపినాద్ జెట్టి, విశ్రాంత ఏపి కాలుష్య నియంత్రణ మండలి చైర్మెన్ కన్నయ్య, జాతీయ బిసి నాయకులు, రాజ్యసభ సభ్యులు ఆర్.క్రిష్ణయ్య, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి,సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,నెల్లూరు రూరల్‌ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి, నుడా చైర్మెన్‌కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తదితర ప్రముఖులు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

జనగణన పై అవగాహన

- 5కె రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాశం సునిల్ కుమార్

గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త జనగణనపై అవగాహన గూడూరులో 5కె రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పా శం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూ దూరు మున్సిపల్ కార్యాలయం వద్ద సెన్సెస్ 2027 పై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన 5కె రన్‌ను స్థానిక ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ప్రారంభించారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ దేశా భివృద్ధిలో కీలకమైన జనాభా గణనలో ప్రజలందరూ భాగస్వాములు కావా లని పిలుపునిచ్చారు. ఈ ప్రక్రి యలో ఎన్యూమరేటర్లు అడిగే 34 ప్రశ్నలకు ప్రజలు ఎటువంటి భయం లేకుండా ఖచ్చితమైన సమాచారం అందించాలని, వివరాలన్నీ అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ఆయన స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధి ప్రణాళికల కోసం ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఫ్యాన్‌కు ఉరేసుకుని మహిళ మృతి

సైదాపురం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త మండల పరిధిలోని మర్లపూడి గ్రామంలో తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఓ మహిళ ఆత్మహత్యకు ప్రయత్నించి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఇన్‌చార్జీ ఎస్సై లక్ష్మీభవాని వివరాల మేరకు మర్లపూడి గ్రామం అరుంధతీయ వాడకు చెందిన పాలేపు రత్నయ్య భార్య రాజేశ్వరమ్మ స్థానిక కరుణమయి వాటర్ ప్లాంట్ ఎదురుగా ఉన్న ఇంట్లో నివాసం ఉంటున్నారు. అయితే రాజేశ్వరమ్మ ఒకే ఒక కొడుకు అయిన కోటేశ్వరరావు కొన్ని సంవత్సరాలుగా కుటుంబ కలహాల నేపధ్యంలో ఆమెతో మాట్లాడకుండా దూరంగా ఉండడంతో మనస్థాపానికి గురై ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించడం జరిగిందని, వెంటనే కుటుంబ సభ్యులు రాపూరులోని ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యంలోనే రాజేశ్వరమ్మ మృతి చెందినట్లు తెలిపారు. దీంతో పోస్టుమార్టం నిమిత్తం రాపూరు ఆసుపత్రిలోనే ఉంచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు లక్ష్మీ భవాని తెలియజేశారు.

సేవారత్న అవార్డును అందుకున్న సాయిదర్బార్ నిర్వాహకులు

నెల్లూరు,ఏప్రిల్26,ప్రభాతవార్త-విద్యనగరంలోనిస్థానిక దార్బర్ ఆలయంలో చేస్తున్న సేవలకు గానూ 2023 కేసరి,సుషీల్ చందేర్‌సేవారత్న అవార్డును ఆలయ నిర్వాహకులు పి.సాయి భస్వంత్ అందుకున్నారు. ఆదివారం నగరంలోని స్థానిక నోవా బ్లడ్‌బ్యాంక్‌లో నిర్వహించిన అసేవా రత్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ప్రముఖ టాలీవుడ్ నటుడు సుమన్ పాల్గొని అవార్డును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతు గత 15 సంవత్సరాలనుండి ఆలయం ఆధ్వర్యంలో రక్తదాన, వైద్య,కంటి శస్త్రచికిత్స శిబిరాలను నిర్వహించటం గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, సంస్ధ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మాంసాన్ని విక్రయిస్తే చర్యలు తప్పవు

- గూడూరు ఆర్డీవో సత్యనారాయణ

గూడూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త గూడూరు పట్టణంలోని పలు హోటళ్లు తినుబండారాల విక్రయ కేంద్రాలపై గూడూరు రెవెన్యూ డివిజనల్ అధికారి సత్యనారాయణ, గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడమైనది. ఈ తనిఖీల్లో గూ దూరు పురపాలక సంఘ శానిటరీ ఇన్స్పెక్టర్లు, శాని టరీ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ తనిఖీల్లో భా గంగా పట్టణంలోని ఎఫ్ 2 హోటల్, అల్తాఫ్ చికెన్ స్టాల్ నందు అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన మాంసం, ఇతర కుళ్ళిపోయిన ఆహార పదా ర్థాలను అధికారులు గుర్తించారు. ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించే విధంగా ఉన్న ఈ ఆహార పదార్థాలను వెంటనే స్వాధీనం చేసుకుని, నిర్వీర్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ సత్యనా రాయణ మాట్లాడుతూ ఆహార పదార్థాలలో కృత్రిమ రంగులు, విషపూరిత రసాయనాలను కలపడం వల్ల ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారినపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చికెన్, మటన్ విక్రయ దారులు తాజాగా ఉన్న మాంసాన్ని మాత్రమే విక్రయించాలని, పాత నిల్వలను ఫ్రీజ్‌లలో ఉంచి ప్రజలకు విక్రయించకూడదని ఆదేశించారు. కల్తీ మాంసాన్ని విక్రయిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు.

ఎన్‌డిఏ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రాయలసీమ లిఫ్ట్ సాధిద్దాం

ఆర్‌పిఐ పార్టీ సౌత్ ఇండియా ప్రెసిడెంట్ అంజయ్య

నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త : రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సమాలోచన కార్యక్రమంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం యదావిధిగా పూర్తి చేయాలని ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వంపై పోరాటాలు చేస్తామని ఆర్‌పిఐ పార్టీ సౌత్ ఇండియా ప్రెసిడెంట్ పి.అంజయ్య పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరు నగర్‌లో మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న హోటల్ అభిరామ్‌లో ఆర్‌పిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె .మాబు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సౌత్ ఇండియా ప్రెసిడెంట్ పి.అంజయ్య మాట్లాడుతూ రాయలసీమ ఎత్తిపోతల పథంకపై ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరి మంచిది కాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతులంటే నిర్లక్ష్యం వ్యవసాయం అంటే అశ్రద్ద అని మండిపడ్డారు. గత ప్రస్తుత ప్రభుత్వాలు ప్రతిపక్షాల్లో ఉంటే మేము రైతులకు స్వర్ణయుగాలు చేస్తాం అని పగటి ప్రగబ్బాలు పలకడం తప్పామరేమి లేదన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా అన్నదాతలకు అండగా నిలవాలి అని డిమాండ్ చేశారు. జిల్లా జువ్వలదిన్నె బోట్లు విషయంలో కూటమి ప్రభుత్వం చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి రకరకాలుగా డ్రామాలు ఆడుతుందని విమర్శించారు. జువ్వలదిన్నె తమిళనాడు, బోట్లు తరలించే విషయంలో ఎవరైతే సహకరిచారో వారు ఎంతటి వారునైనా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. మత్స్యకారులకు ఆర్‌పిఐ పార్టీ రాష్ట్ర అధ్యఓఉలు పిట్ల వరప్రసాద్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వాలు పేదలకు బడగు బలహీన వర్గాలకు సంక్షేమం కోసం పాటుపడకుండా వాళ్ళ ఆర్థికి అభివృద్ది కోసం ఎంతటి నేరగోరాలకైనా పాల్పదుతున్నారని విమర్శించారు. అందుకు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్యనని తెలియజేస్తూ వివరించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఏ ప్రభుత్వంలో ఉన్న వ్యక్తుల అరాచకాలు చేస్తే చట్టం ఎవరిని వదిలిపెట్టదని ఎంతటి వారినైనా చట్టం ముందు దోషిగా నిలపెట్టే కార్యక్రమం ఆర్‌పిఐ పార్టీ చేస్తుందని తెలిపారు. ఆర్‌పిఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మత్తే బాబి మాట్లాడుతూ దివ్యాంగులకు పెన్షన్లు పెంచుతున్నామని ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ దివ్యాంగుల సర్టిఫికెట్లు విషయాల్లో రీ వెరిఫికేషన్ పేరుతో ఎన్నో దివ్యాంగుల సర్టిఫికెట్లు క్యాన్సల్ చేసినటువంటి ఈ ప్రభుత్వంపై ఆర్‌పిఐ పెద్ద ఎత్తున పరాటాలు చేస్తుందని ఆయన తెలిపారు. నగరంలోచెట్లు పేరుతో కోట్లాది రుపాయలు అవినీతికి పాల్పడ్డారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయన్నారు. అధికార పార్టీ వ్యక్తులు మేము అవినీతికి పాల్పడి ఉంటే మీరేమి చేస్తే అది చేస్తామని పత్రికల సమావేశాలు పెట్టి వాదోప వాదాలు చేసుకుంటూ ప్రజలను మభ్యపెడుతూ తప్పుదారి పట్టిస్తున్న అధికార ప్రతిపక్ష నాయకులు మీద సిట్ విచారణలు జరిపి ప్రభుత్వ ధనాన్ని గండి కొట్టేటువంటి ఎంతటి వారికైనా కఠినంగా శిక్షించాలని ఆర్‌పిఐ తరపున మేము జిల్లా నుంచి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వివిధ జిల్లాల నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శిపట్టపు రంగారావు, జిలాల ఉపాధ్యక్షులు బత్తలమదుసూదన్, దుంపల సుబ్బారావు, ప్రసన్న కుమార్, మాలకొండయ్య, నాగేంద్ర కొప్పోలు ప్రమీల, స్వప్న హర్షిక, యువజన నాయకులు జైరాజ్, తుపిలి, వంశీక్రిష్ణ ప్రశాంత్, సందీప్ రవికుమార్, సుజిత్ హర్షద్ అనితమ్మ పెద్దఎత్తున తదితరులు పాల్గొన్నారు.

మహా కుంభాభిషేక మహోత్సవాలను విజయవంతం చేయండి : ఆలయ చైర్మన్ మల్లాపు రమేష్‌శెట్టి

కోట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త కోట మండలం తిమ్మానాయుడుపాళెం గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీసంత కాళహస్తి స్వామి ఆలయంలో 30న మహా కుంభాభిషేక మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ మల్లాపు రమేష్‌శెట్టి కోరారు. ఆదివారం తిమ్మానా యుడుపాలెంలో ఆయన తన నివాసంలో విలే ఖరులతో మాట్లాడారు. 500 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో శిథిలావస్థకు చేర డంతో గత రెండేళ్ల క్రితం ఆలయ పనులను పునరుద్దరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలి పారు.దాతలు, గ్రామ స్తులు, తిరుమల తిరుపతి దేవస్థానం, మల్లాపు బ్రదర్స్, మూర్తి బ్రదర్స్, మైలాంగం బ్రదర్స్, పొక్కాలి బ్రదర్స్, అందరి సహకారంతో ఆలయం పనులు పూర్తి చేశామని తెలిపారు. ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు ఆలయంలో హోమాలు జరుగుతాయని తెలిపారు.30వతేదీన ఆలయ మహా కుంభాభిషేకానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, గూడూరు ఎమ్మెల్యే పాశంసునీల్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొని మహాకుంభాభిషేక మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ మల్లాపు రమేష్‌శెట్టి పిలుపునిచ్చారు.

ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన శ్రీభ్రమరాంబ సమేత శ్రీ సంత కాళహస్తిస్వామి ఆలయంలో 500 సంవత్సరాల క్రితం నిర్మించడమైనది. ఈ ఆలయంలో మల్లాపు శివరామయ్యశెట్టి చైర్మన్‌గా ఉంటూ మహాశివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించేవారు. 2000 సంవత్సరంలో నవగ్రహ మండపం, ధ్వజస్తంభం నిర్మించి మహా కుంభాభిషేకాలు నిర్వహించారు. 2005లో శివరామయ్య శెట్టి మరణించడంతో ఆయన కుమారుడు మల్లాపు రమేష్‌శెట్టి ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో ఆలయ పనులు పునరుద్దరణకు రాతి కట్టడాలతో నిర్మించారు. శ్రీభ్రమరాంబ సమేత శ్రీసంత కాళహస్తి గర్భగృహ ఆలయం, ముఖ మండపాన్ని పూర్తిగా రాతితో నిర్మించారు. విశాలమైన ఆస్థాన మండపం, శ్రీభ్రమరాంబ శ్రీసంత కాళహస్తిస్వామి నూతన విగ్రహాలు, వినాయకుని సన్నిధి, వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివారి సన్నిధి, ఆంజనేయస్వామి సన్నిధి, నవగ్రహాల నూతన విగ్రహాల ప్రతిష్టాపనలో భాగంగా శ్రీ శివుని మూలస్థాన గోష్టం, అందులో శ్రీ దక్షిణామూర్తి, శ్రీమహావిష్ణు, బ్రహ్మ మరియు దుర్గమ్మ విగ్రహాల ప్రతిష్టాపన, శ్రీ చండికేశ్వరుడు, శ్రీభైరవుడు, అయ్యప్పస్వామి, సూర్యుడు, చంద్రుడు, ద్వారపాలకులు నంది, బలిపీఠం, సుందరమైన దేవతామూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుంది. ఆ మేరకు ఆలయ చైర్మన్ రమేష్ ఆధ్వర్యంలో మహా కుంభాభిషేక ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు.

విద్య సామాజిక మార్పుకు పునాది..

విశ్రాంత జిల్లా వైద్యాధికారి

- గుండె మడకలలో అంబేద్కర్ జయంతి మహోత్సవాలు

వింజమూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త విద్య సామాజిక మార్పుకు పునాది అని అంబేద్కర్ చెప్పిన మాటలను గుండెమడకల ఎస్సీ కాలనీ వాసులు తూచా తప్పకుండా పాటిస్తూ సామాజిక మార్పులో భాగస్వాములు అవుతున్నారని జిల్లా విశ్రాంత వైద్యాధికారి ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కే. మాశిలామణి పేర్కొన్నారు. మండలంలోని గుండెమడకల గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ జయంతి మహోత్సవాలు అభి నందన సన్మానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగాకాలనీ వాసులు అంబేద్కర్ చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఏర్పాటు చేసి క్రమశిక్షణతో ర్యాలీగా బయలుదేరి గ్రామంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద బాణ సంచా మోతలతో అంబేద్కర్ నినాదాలతో సందడిగావెళ్లారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తిరిగి అభినందన సన్మాన కార్యక్రమం వేదిక వద్దకు విచ్చేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయుడు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చావా పెంచలరావు, ప్రముఖ సీనియర్ న్యాయవాది గద్దం అంబేద్కర్, యువ న్యాయ వాది నందా ఓబులేష్, బీటీఏ నాయకుడు కృష్ణ ప్రసాద్, ప్రముఖ అంబేద్కర్ వాది టి.కృష్ణను అభినం దన సన్మాన కార్యక్రమ ఆర్గనైజింగ్ కమిటీ నాయకులు మామిడివెంకట రమణయ్య, కే.మల్లిఖార్జున, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాసులు, కే.గణేష్, కాలనీ వాసులు అతిధులను ఆహ్వానించారు. సభా వేదిక మీద ఏర్పాటు చేసిన అంబేద్కర్ గౌతమ్ బుద్ధుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిధులు మాట్లాడుతూ విద్య సామాజిక మార్పుకు పునాదని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలను గుండెమడకల ఎస్సీ కాలనీ వాసులు పాటిస్తున్నారని అని చెప్పేందుకు నిదర్శనమే ఈ గ్రామం నుండి గ్రూపు 2 , గ్రూపు 1 బ్యాంకింగ్ ఇండియన్ ఆర్మీలో, ఇతర ప్రభుత్వ పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై ప్రభుత్వ ఉద్యోగాలలో కొలువుదీరి గ్రామ గౌరవాన్ని చాటారన్నారు. విజేతలను వారిని కన్నవారిని గౌరవించుకునేందుకు ఇలాంటి వేడుక నిర్వహించడం విజయాల పండుగల ఉందన్నారు. తమ బిడ్డల భవిష్యత్తు కోసం తిని తినక రెక్కలు ముక్కలు చేసుకొని చదివించిన తల్లిదండ్రుల కృషి వెలకట్టలేనిదన్నారు. గ్రామ గౌరవాన్ని పెంచిన మామిడి శ్రీనివాసులు గ్రూపు2 అధికారిగా, ఈసా ప్రసాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్, అలాగే దుత్తలూరుకు చెందిన భారతాల ఉదయ్ శంకర్ గ్రూపు 1 అధికారిగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు అభినందించుకోవడం మన కర్తవ్యం అన్నారు. అణిచివేత నుండి విముక్తి పొందాలంటే విద్య ఒకటే మార్గమని నమ్మి పేదరికంలోనూ తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఆ తల్లిదండ్రులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ విజేతను చూసి రేపటి తరం విద్యార్థులు మరింతగా స్ఫూర్తి పొందాలన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని అలాగే కార్మికుల కోసం స్త్రీల హక్కుల కోసం సమాజంలో అసమానతలను రూపుమాపడం కోసం ఆయన అహర్నిశలు నిద్రాహారాలు మాని మనకు జీవితం ఇచ్చిన త్యాగమూర్తిని కొనియాడారు. అంతే కాకుండా రాజ్యాంగం రాసి అందులో అందరికి సమాన హక్కులతో పాటు రిజర్వేషన్లు కల్పించి మన జీవితాలలో వెలుగులు నింపిన సూర్యుడు అంబేద్కర్ అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ అంబేద్కర్ బాటలో పయనించి సామాజిక మార్పులో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం విజేతలైన భారతాల ఉదయ శంకర్ వారి తల్లిదండ్రులు గంగాధర్ లలితమ్మ ఈసా ప్రసాద్ తల్లిదండ్రులు సుబ్బారాయుడు, ఈశ్వరమ్మ, మామిడి శ్రీనివాసులు, తల్లిదండ్రులు మామిడి వెంకటయ్య, కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించారు. అభినందన సన్మానకార్యక్రమంలో చిన్నారులు అంబేద్కర్ గేయాలకు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు చీదర్ల కృష్ణమూర్తి, ఖాజావలి కంకణాల రాజేష్, ఈసా వాసు, వడ్లపల్లి కృష్ణయ్య, ఇతర కాలనీ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.